


'రాజముద్ర' తెలుగు దినపత్రికలో
ప్రకటనల కోసం సంప్రదించగలరు
సెల్ : 9182 474 575



www.rajamudranews.com

# అక్షర రాజముద్ర

ప్రతి అక్షరం - ప్రజల కోసం | తెలుగు దిన పత్రిక

AKSHARA RAJAAMUDHRA | RNI No: TELTEL/2024/86684

మేడ్చల్-మల్కాజ్‌గిరి | మంగళవారం | 13.01.2026 | సంపుటి : 2 | సంచిక :338 | పేజీలు : 8 | వెల : 2/-

MEDCHAL-MALKAJGIRI | Tuesday | 13.01.2026 | volume : 2 | Issue : 338 | Pages : 8 | Cost : 2/-



**విలేకరులు కావలెను**

'రాజముద్ర' తెలుగు దినపత్రికలో పని చేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి ఆహ్వానం పలుకుతోంది.

సంప్రదించాల్సిన చిరునామా..

సెల్ : 9182 474 575




04

### మకర సంక్రాంతిపై చర్చ సంక్రమణం 14నే అంటున్న పండితులు

పండగల తేదీలపై ఏటా కొన్ని విభేదాలు వస్తూనే ఉన్నాయి. ఏ రోజు ఏ పండగ అన్నది వివాదాలకు దారితీస్తోంది. తాజాగా సంక్రాంతి పర్వదినంపైనా కొంత చర్చ మొదలయ్యింది. మకర సంక్రాంతి.. ఏడాదిలో వచ్చే తొలి పండగే కాదు. అతి పెద్ద పండగల్లో ఇది కూడా ఒకటి. ఈ ఏడాది ఈ మకర సంక్రాంతి పండగ జనవరి 14 లేదా 15వ తేదీన జరుపుకోవాలా? అనే సందేహం చాలా మందిలో కలుగుతోంది.



04

### ప్రభుత్వ ఉద్యోగులకు సంక్రాంతి కానుక

డీఏను 3.64 శాతం పెంచుతూ ఉత్తర్వులు జారీ



వాటిని సరిదిద్ది పాలనాపర ఇబ్బందులు తొలగిస్తాం

రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో కమిటీ ఏర్పాటు

టీజీఓ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో సీఎం రేవంత్

# అశాస్త్రీయంగా జిల్లాల విభజన

తెలంగాణలో గత ప్రభుత్వం అశాస్త్రీయంగా ఏర్పాటు చేసిన కొత్త జిల్లాలు, మండలాలను రేషనలైజ్ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ టీజీఓ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర పాలనలో సమస్యలు సృష్టించిన ఈ జిల్లాల ఏర్పాటును సమీక్షించి సరిదిద్దుతామని ఆయన స్పష్టం చేశారు.

హైదరాబాద్,జనవరి 12(ఆర్ఎన్ఎ): తెలంగాణలో గత ప్రభుత్వం అశాస్త్రీయంగా ఏర్పాటు చేసిన కొత్త జిల్లాలు, మండలాలను రేషనలైజ్ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ టీజీఓ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర పాలనలో సమస్యలు సృష్టించిన ఈ జిల్లాల ఏర్పాటును సమీక్షించి సరిదిద్దుతామని ఆయన స్పష్టం చేశారు. ఇది రాష్ట్రంలోని పాలనా వ్యవస్థను మరింత సమర్థవంతం చేయడానికి అవసరమన్నారు.గత ప్రభుత్వం అశాస్త్రీయంగా కొత్త జిల్లాలు ఏర్పాటు చేయడం వల్ల పాలనపై ప్రజలకు నమ్మకం

-మిగతా 2 లో..

పోలవరం-నల్లమల సాగర్ లింక్

# ప్రాజెక్టుపై సుప్రీం విచారణ



విచారణకు హాజరైన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

మధ్యవర్తిత్వం ద్వారా జల వివాదాలు పరిష్కరించుకోవాలి

తెలంగాణకు సుప్రీం ధార్మసనం సూచన

కేటాయింపులకు మించి వాడరాదన్నదే మా అభ్యంతరం: ఉత్తమ్

02

## మిత్రులన్నాక విభేదాలు సహజమే



06

- భారత్ తర్వాతే ఎవరైనా..
- అమెరికా రాయబారి కీలక వ్యాఖ్యలు

అమెరికాకు భారత్ అత్యంత కీలక భాగస్వామి అని యూఎస్ రాయబారి సెర్గియో గోర్ అన్నారు. భారత్‌కు అమెరికా రాయబారిగా సోమ వారం ఆయన అధికారికంగా బాధ్యతలు చేపట్టారు.

## పతంగి ఎగురవేసిన ప్రధాని

అహ్మదాబాద్ : ప్రధాని నరేంద్రమోదీ సోమవారం అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్‌ను ప్రారంభించారు. జర్మనీ ఛాన్స్‌లర్ ఫ్రెడ్రిక్ మెర్జ్‌తో కలిసి ఈ వేడుకలో పాల్గొన్నారు. ప్రస్తుతం గుజరాత్ పర్యటనలో ఉన్న మోదీ.. అహ్మదాబాద్‌లోని సబర్మతి నదీతీరంలో జరుగుతోన్న ఈ ఫెస్టివల్‌లో ఛాన్స్‌లర్‌తో కలిసి కైట్ ఎగురవేశారు. ఈ ఉత్సవంలో 50 దేశాలకు చెందిన ఔత్సాహికులు పాల్గొన్నారని గుజరాత్ ప్రభుత్వం వెల్లడించింది. ఇందులో హనుమాన్ పతంగి ఆకర్షణగా నిలిచింది.




## చలానా పడగానే.. ఖాతాలో కట్ కావాలి

ఆ మేరకు బ్యాంక్‌తో అనుసంధానించండి

అరైవ్ అలైవ్ రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో సిఎం రేవంత్



హైదరాబాద్,జనవరి 12 : వాహనాలకు చలానాల విషయంలో కఠినంగా వ్యవహరించాలని సీఎం రేవంత్ రెడ్డి పోలీసులకు కీలక సూచనలు చేశారు. అవి ఎంతోకాలం పెండింగ్‌లో లేకుండా వెంటనే వారి ఖాతాల నుంచి కట్ అయ్యేలా

-మిగతా 2 లో..




## ఎరువుల ఇవ్వలేని వాడు.. ఏం ఉద్ధరిస్తాడు

అబద్ధపు హామీల అధికారానికి రెండేళ్లు

గెలిచిన సర్పంచ్‌లతో కెటిఆర్ ఆత్మీయ సమ్మేళనం

ఆనాటి వైభవం అంతా కాలగర్భంలో కలిసిందని విమర్శలు

మహబూబ్‌నగర్, జనవరి 12 : అబద్ధపు హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా రాష్ట్రంలో ఎక్కడేసిన గొంగడి అక్కడే ఉన్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఎరువలే సక్కగ ఇవ్వలేనోడు..ఇక రైతులను ఏం

-మిగతా 2 లో..

## యూరియా ఆదాతో ఆదాయం

ఆదాతో పాటు ఆదాయం పెరుగుతుంది

రైతులకు మంత్రి తుమ్మల సూచన

డ్రోన్ స్ప్రేను ప్రారంభించిన మంత్రి



ఖమ్మం, జనవరి 12 : పంటలకు యూరియా వాడటం వల్లే నష్టం కలుగుతోందని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వం రావు వ్యాఖ్యానిం చారు. యూరియా

-మిగతా 2 లో..



**నేటి చికెన్ ధరలు**

| | |
|---|---|
| ఫారం ధర లైవ్ బర్డ్ | 156 (కిలో) |
| రిటైల్ లైవ్ బర్డ్ | 183 (కిలో) |
| డ్రెస్డ్ స్కిన్‌తో | 265 (కిలో) |
| స్కిన్ లెస్ | 302 (కిలో) |

12 గుడ్ల రిటైల్ ధర ₹78

## ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ గేమ్ చేంజర్స్



వీటి నిర్వహణ బాధ్యత పూర్తిగా కలెక్టర్లదే

వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ సిఎం భట్టి

హైదరాబాద్, జనవరి 12 : తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రాజెక్ట్.. రాష్ట్ర విద్యా రంగంలో గేమ్ ఛేంజర్‌గా నిలుస్తోందని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క అన్నారు. ఈ ప్రాజెక్ట్‌పై ఉపముఖ్యమంత్రి మరోసారి తన నిబద్ధతను వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్లతో సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఈ స్కూల్స్ నిర్మాణ బాధ్యత

-మిగతా 2 లో..



03

### సుప్రీం సాక్షిగా రేవంత్ ద్రోహబుద్ధి

- పోలవరం-నల్లమల్ల సాగర్ ప్రాజెక్ట్‌కు లైన్ క్లీయర్
- అర్హత లేని పిటిషన్ వేసి తెలంగాణకు ద్రోహం
- మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపణ

## గుంతలు తవ్వే కార్యక్రమానికి చెల్లుచీటీ

పక్కాగా పనిదినాలు.. కూలీ అమలు

వ్యవసాయానికి ఉపాధిహామీ జోడింపు

జీ రామ్ జీ పథకంపై దుష్ప్రచారం తగదు

పాక్, బంగ్లాలో హిందూమహిళలను ప్రధానిని చేయమంటారా

ఓవైసీ వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి సవాల్



హైదరాబాద్, జనవరి 12 : వీబీ జీ రామ్‌జీ ఉపాధి హామీ పథకం మీద కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. కొత్త చట్టంతో ఈ పథకంలో సాంకేతికత

-మిగతా 2 లో..



## అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్..

(మొదటిపేజీ తరువాయి)

వచ్చారు. ఈ ఏడాది ఆ సంఖ్య 5 లక్షలకు వరకు ఉండొచ్చని తెలుస్తోంది. ఇక్కడికి వచ్చేవారు ధోలవీర, ఐక్యతా విగ్రహాన్ని కూడా సందర్శిస్తున్నారని, దీనివల్ల రాష్ట్ర పర్యాటకానికి ఊతం లభిస్తోందని పేర్కొంది.

## నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టు పిటిషన్ ఉపసంహరించుకున్న తెలంగాణ

(మొదటిపేజీ తరువాయి)

ఈ నేపథ్యంలో తెలంగాణా ప్రభుత్వానికి సీజేఐ కీలక సూచనలు చేశారు. నల్లమల సాగర్ అంశంపై రిట్ పిటిషన్ ద్వారా ముందుకు వెళ్లడం ప్రయోజనకరం కాదని స్పష్టం చేశారు. అంతర్రాష్ట్ర జల వివాదాలకు రిట్ పిటిషన్ సరైన మార్గం కాదని అభిప్రాయం వ్యక్తం చేశారు. నల్లమల సాగర్ ప్రాజెక్టుకు సంబంధించి తమ వాదనలు, అభ్యంతరాలను వినిపించాలంటే ఆర్టికల్ 131 కింద సివిల్ సూట్ దాఖలు చేసుకోవాలని సూచించారు. అదే సరైన న్యాయపరమైన మార్గమని అభిప్రాయపడ్డారు. తెలంగాణా ప్రభుత్వం పిటిషన్ ఉపసంహరించుకోవడంతో ఈ కేసును సుప్రీంకోర్టు డిస్పోజ్ ఆఫ్ చేసినట్లు ఆయన ప్రకటించారు. దీంతో భవిష్యత్తులో సివిల్ సూట్ రూపంలో ఈ అంశం మరోసారి కోర్టు ముందుకు వచ్చే అవకాశాలున్నాయి. పోలవరం ప్రాజెక్టు నుంచి నల్లమల సాగర్‌కు నీటిని తరలించే లింక్ ప్రాజెక్టుపై తెలంగాణా ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ ప్రాజెక్టుకు అవసరమైన అనుమతులు లేవని, బచావత్ ట్రిబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తన పిటిషన్‌లో పేర్కొంది. చట్టపరంగా మరింత పటిష్ఠంగా వ్యవహరించాలనే సుప్రీంకోర్టు సూచనతో తెలంగాణా ప్రభుత్వం తన వ్యూహాన్ని మార్చుకుంది. కేవలం పాలనాపరమైన ఉత్తర్వుల కోసం కాకుండా, శాశ్వత పరిష్కారం కోసం సివిల్ సూట్ ద్వారా న్యాయపోరాటం చేయాలని నిర్ణయం తీసుకుంది. దీనివల్ల గోదావరి జలాల తరలింపుపై ఏపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బలమైన వాదనలు వినిపించే అవకాశం ఉంటుందని సర్కార్ భావిస్తోంది.

## పక్కాగా పనిదినాలు.. కూలీ అమలు

(మొదటిపేజీ తరువాయి)

ఉపయోగించామన్నారు. పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావడంతో పాటు వంద రోజుల పనిదినాలను 125కి పెంచామన్నారు. వ్యవసాయ సీజన్‌లో కూలీల కొరత లేకుండా.. వ్యవసాయానికి అనుసంధానం చేస్తున్నామన్నారు. వ్యవసాయ సీజన్ లేనప్పుడు 125 పని దినాలు దొరికేలా చూస్తామన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రాలకి అదనపు భారం పడుతుంది. అయితే, కేంద్రం కూడా అదనంగా ఖర్చు పెడుతుంది. కూలీల పేరుతో నకిలీ జాబ్ కార్డులు తయారు చేసే దళారీ వ్యవస్థను నిర్మూలించడమే ఈ చట్టం ఉద్దేశం. నీతి ఆయోగ్ సూచనలతో కొత్త ఉపాధి హామీ పథకంలో మార్పులు చేశాంఅని తెలిపారు. ఉపాధి హామీ పథకాన్ని తీసేశారంటూ బీజేపీపై కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకంలో గతంలో చాలా అవకతవకలు, అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఒక సంవత్సరం ఒకచోట గుంతలు తవ్వితే మరుసటి ఏడాదీ అదే ప్రాంతంలో తవ్వేవారని విమర్శించారు. దేశంలో అనేక మార్పులు, సంస్కరణలు చేస్తున్నామని.. మార్పులకు అనుగుణంగానే ఉపాధి హామీ పథకం పేరును మార్చామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. వీబీ-జీ రామ్ జీ ద్వారా గోడౌన్‌లు నిర్మించాలని నిర్ణయించామని ఆయన వెల్లడించారు. అలాగే వ్యవసాయ రంగానికి దీనిని అనుసంధానం చేస్తామని కూడా మంత్రి వివరించారు. పని ఇవ్వలేని పరిస్థితుల్లోనూ పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. 'ఇది కేవలం గుంతలు తవ్వే పథకం కాదు.. దేశాన్ని అభివృద్ధి చేసే పథకం' అని కేంద్ర మంత్రి ఉద్ఘాటించారు. గ్రామ పంచాయతీలకు అమలు అధికారం కల్పించామని, పని దినాలను 100 నుంచి 125కు పెంచామన్నారు మంత్రి. రాష్ట్రాలకు అదనపు నిధులు వచ్చేలా చేస్తున్నామని వివరించారు. దివ్యాంగులు, వృద్ధులకు కూడా ఉపాధి హామీ కార్డులు ఇస్తామని కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు. భాజపా గాలివాటంతో గెలుస్తుందన్న కేటీఆర్ వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి ఘాటుగా స్పందించారు. గాలివాటం అయితే దేశంలో మూడుసార్లు అధికారంలోకి ఎలా వచ్చామో చెప్పాలన్నారు. మళ్లీ గెలిచి దేశంలో ప్రధానిగా మోదీ అధికారంలోకి వస్తారన్నారు. బీఆర్ఎస్ పని అయిపోయిందని ఎద్దేవా చేశారు. పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచి చూపించామన్నారు. హిజాబ్ ధరించే మహిళను ప్రధాని చేయాలని మజ్లీస్ అధినేత అసదుద్దీన్ ఓవైసీ చేసిన వ్యాఖ్యల పట్ల కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్‌కు వెళ్లి బొట్టు పెట్టుకునే హిందువును ప్రధాని చేయాలని ఓవైసీ అడుగుతారా అని ప్రశ్నించారు. పాకిస్థాన్‌లో హిందువులు లేకుండా చేశారని, బంగ్లాదేశ్‌లో హిందువులను హింసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో హిందువులు లేకుంటే ప్రజాస్వామ్యం ఉండదన్నారు. మతాల పేరు మీద రాజకీయాలు నడవవని ఓవైసీ గుర్తుపెట్టుకోవాలని హితవు పలికారు.

## యూరియా వాడకం తగ్గించండి

(మొదటిపేజీ తరువాయి)



వాడకం క్రమంగా తగ్గించాలని సూచించారు. అన్నదాతలకు పెట్టుబడి ఖర్చు తగ్గాలని, ఆదాయం పెరగాలని పేర్కొన్నారు. రసాయన ఎరువుల వినయోగం తగ్గిస్తే ఆదాతో పాటు ఆదాయం పెరుగుతుందన్నారు. సోమవారం రఘునాథపాలెం మండలం చింతగుత్తిలో డ్రోన్ స్ప్రేను మంత్రి తుమ్మల ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. తాను పురుగులమందులకు వ్యతిరేకమని చెప్పుకొచ్చారు మంత్రి తుమ్మల. పంటకు కొట్టాల్సిన దానికంటే ఎక్కువ పురుగులమందు కొట్టి భూమాతను చంపేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాచురల్ ఫార్మింగే ఉత్తమమని.. దీనిపై రైతన్నలు దృష్టిసారించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి పురుగులమందుల డూప్లికేట్ కంపెనీలు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. పంటలకు ఎక్కడ, ఏ తెగులు ఉందని శాటిలైట్ ద్వారా సమీక్షించి రైతుకు చెప్పాలని అనుకుంటున్నామని తెలిపారు. దానికి కొన్ని గ్రామాలను పైలెట్ ప్రాజెక్ట్‌గా తీసుకుంటున్నామని వెల్లడించారు. అన్నదాతలందరికీ అధికారులు డ్రోన్ల మీద అవగాహన కల్పించాలని సూచించారు. తాను పంటలకు యూరియా వేయనని, యూరియా వేయకపోతే పురుగుమందు వాడాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. యూరియా ఎంత కావాలంటే అంత ఇస్తామని, కానీ అది పంట చేలకు అరిష్టమని తెలిపారు. ప్రతిపక్షాలు యూరియా మీద పబ్బం గడపాలని చూస్తున్నాయని విమర్శలు గుప్పించారు. పామాయిల్, కొబ్బరికి డ్రోన్ అవసరం ఉండదని చెప్పుకొచ్చారు. చిన్న, సన్నకారు రైతులకు ఉపయోగపడే విధంగా మిషన్లు కనిపెట్టాలని శాస్త్రవేత్తలను కోరారు. అన్ని దేశాల్లో మన దేశం నంబర్ వన్ అని, అన్ని రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్ర నంబర్ వన్‌గా ఉండాలనేదే తన ఆకాంక్షని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# అశాస్త్రీయంగా జిల్లాల విభజన



**హైదరాబాద్, జనవరి 12:** తెలంగాణలో గత ప్రభుత్వం అశాస్త్రీయంగా ఏర్పాటు చేసిన కొత్త జిల్లాలు, మండలాలను రేషనలైజ్ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ టీజీఓ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర పాలనలో సమస్యలు సృష్టించిన ఈ జిల్లాల ఏర్పాటును సమీక్షించి సరిదిద్దుతామని ఆయన స్పష్టం చేశారు. ఇది రాష్ట్రంలోని పాలనా వ్యవస్థను మరింత సమర్థవంతం చేయడానికి అవసరమన్నారు. గత ప్రభుత్వం అశాస్త్రీయంగా కొత్త జిల్లాలు ఏర్పాటు చేయడం వల్ల పాలనపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లిందని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. జిల్లాల సరిహద్దులు మార్చాలని విజ్ఞప్తులు వస్తున్నాయని, త్వరలో జిల్లాల పునర్విభజన కోసం విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆ కమిటీ రాష్ట్రమంతా తిరిగి అభిప్రాయాలు స్వీకరిస్తుందని చెప్పారు. రాచకొండ కమిషనరేట్ పేరు సహేతుకంగా లేదనే మార్చినట్లు చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులకు కొత్త జిల్లా కేంద్రాల్లో ఇళ్ల స్థలాలు ఇస్తామని సీఎం వెల్లడించారు. వరంగల్, హనుమకొండ జిల్లాలను కలపాలని ప్రజల నుంచి డిమాండ్ వస్తోందని.. ఇలాంటి సమస్యలను పరిష్కరించడానికి త్వరలో రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో ఓ కమిషన్ ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. ఈ కమిషన్ ఆరు నెలలపాటు క్షేత్రస్థాయిలో పర్యటించి జిల్లాలు, మండలాల రేషనలైజేషన్ పై నివేదిక సమర్పిస్తుందని సీఎం చెప్పారు. అన్ని జిల్లాల్లో మండలాలు సమానంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అలాగే, బడ్జెట్ సమావేశాల్లో ఈ అంశంపై చర్చించి, అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకుంటామని, విధివిధానాలు రూపొందిస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. కమిషన్ నివేదిక ఆధారంగానే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులను ప్రభుత్వ సారథులుగా సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. 'మా ప్రభుత్వ వారధులు.. సారథులు ప్రభుత్వ ఉద్యోగులే. ఆనాడు ప్రభుత్వం తప్పుడు పనులను ఉద్యోగులపై ఒత్తిడి చేసి అమలు చేయించింది. పెద్ద దిక్కుగా ఉండాల్సిన వ్యక్తి ఫామ్ హౌజ్‌లో పడుకున్నారు' అని రేవంత్ రెడ్డి విమర్శించారు. 'నేను అన్నగా వచ్చాను. ఇప్పుడు నేను 18 గంటలు పనిచేస్తున్నాను. ఈరోజు డీఏ ఫైల్ మీద సంతకం చేసి వచ్చాను. దీంతో ప్రభుత్వానికి రూ.227కోట్ల భారం పడుతుంది' అని రేవంత్ రెడ్డి ఉద్యోగులను ద్దేశించి మాట్లాడారు. ఉద్యోగుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. ప్రతీ ఉద్యోగికి రూ.1.02 కోట్ల ప్రమాద బీమా పథకాన్ని త్వరలో అమలు చేస్తాం. ఉద్యోగులు, ప్రభుత్వం వేరువేరు కాదు. ఇద్దరం కలిస్తేనే ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయి' అని సీఎం అన్నారు. అలాగే, భూములు, ఇసుక, సబ్సిడీలో అవకతవకలు జరుగుతున్నాయని, వాటిని నిరోధిస్తే ప్రభుత్వ ఆదాయం మెరుగవుతుందని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు. తాను ఇప్పటివరకు ఒక్క రోజు కూడా సెలవు తీసుకోలేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తీసుకుందామని అనుకున్నా.. ఏదో ఒక పని వచ్చి పడుతోందన్నారు. ప్రభుత్వంలో ఉన్న 200 మంది మాత్రమే రాష్ట్రాన్ని నడపలేరని, 10.50లక్షల ప్రభుత్వ ఉద్యోగులే రాష్ట్రాన్ని నడిపిస్తున్నారని అన్నారు. ఉద్యోగులే ప్రభుత్వ సారథులు, వారధులు. వారి సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యం.

ఉద్యోగుల్లో కూడా నేను అంటే నచ్చని వారు చాలా మంది ఉండొచ్చు. నేను వచ్చాక ఉద్యోగుల జీతాలు ఎలా వస్తున్నాయో మీరే గమనించాలి. ఉద్యోగుల డీఏ దస్త్రాలపై సంతకం చేసి ఇక్కడికి వచ్చాను. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి రూ.కోటి బీమా ఇవ్వాలని నిర్ణయించాం. ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలు రూ.12వేల కోట్లు మేర పెండింగ్‌లో ఉన్నాయి. పన్ను వసూళ్లలో అవకతవకలు అరికడితే రావాల్సిన నిధులు వస్తాయి. పన్నులు పెంచాల్సిన అవసరం లేదు. సరిగా వసూళ్లు చేస్తే చాలు'అని అన్నారు.

## పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై

# సుప్రీం విచారణ

**న్యూఢిల్లీ, జనవరి 12:** కేంద్ర ప్రభుత్వం నియమించిన ఉన్నతస్థాయి కమిటీ వద్ద తెలంగాణ వాదనలు వినిపించుకోవచ్చనీ అభిప్రాయపడింది. అయితే.. తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడి మళ్లీ తమ వాదనలు వినిపిస్తానని గత విచారణ సందర్భంగా సీనియర్ కౌన్సిల్ అభిషేక్ మను సింఘ్వీ తెలిపారు. నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేనందున ప్రాజెక్టు పనులు ఆపాలని తెలంగాణ సర్కార్‌కు తెలిపింది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. రాష్ట్రం తరఫున సీనియర్ న్యాయవాది అబిషేక్ మను సింఘ్వీ మరోసారి వాదనలు వినిపిస్తున్నారు. పోలవరం ప్రాజెక్టు నుంచి బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ లేదా నల్లమల సాగర్ జలాశయానికి లింక్ చేసేలా గోదావరిపై ఏపీ ప్రాజెక్టు నిర్మిస్తోందంటూ రిట్ పిటిషన్‌లో తెలంగాణ పేర్కొంది. ఈ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని, ఆ పనులను తక్షణమే నిలిపివేసేలా పోలవరం ప్రాజెక్టు అథారిటీని ఆదేశించాలని అభ్యర్థించింది. కేంద్ర ప్రభుత్వం అనుమతించిన మేరకే పోలవరం ప్రాజెక్టు స్వరూపం ఉండాలని, విస్తరణ పనులు చేపట్టడం చట్టవిరుద్ధమని పిటీషన్‌లో పేర్కొంది. తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా నల్లమల సాగర్ ప్రాజెక్టు ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టును కేంద్ర ప్రభుత్వం పరిశీలించడం సమంజసం కాదని చెప్పింది. ఈ ప్రాజెక్టుపై తదుపరి చర్యలు చేపట్టరాదంటూ జలశక్తి మంత్రిత్వ శాఖ, కేంద్ర జలసంఘం, గోదావరి నదీ యాజమాన్య బోర్డులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని రిట్ పిటిషన్‌లో పేర్కొంది తెలంగాణ. అయితే.. వరద జలాలను మాత్రమే తాము వాడుకుంటున్నామని ఆంధ్రప్రదేశ్ బదులిచ్చింది. బచావత్ ట్రిబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా పోలవరం నుంచి గోదావరి జలాలు తరలించేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టును నిలిపివేయాలని తెలంగాణా సర్కార్ పిటిషన్‌లో ప్రస్తావించింది. గోదావరిపై నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు నుంచి 200 టీఎంసీల నీటిని బొల్లాపల్లి రిజర్వాయర్ ద్వారా నల్లమల్ల సాగర్‌కు తరలించేందుకు ఏపీ ప్రభుత్వం ఈ



కొత్త ప్రాజెక్టును ప్రతిపాదిం చిందని చెబుతోంది. ఈ ప్రాజెక్టును నిలిపివేయాలని ఇదివరకే కేంద్ర జలశక్తి శాఖకు, జల వనరుల సంఘానికి లేఖ రాసింది. పోలవరం నల్లమల్ల సాగర్ కోసం ఏపీ ప్రభుత్వం టెండర్ నోటిఫికేషన్ జారీ చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది తెలంగాణ. తమ ప్రయోజనాలకు నష్టం కలిగించే నిబంధనలు, విభజన చట్టానికి వ్యతిరేకంగా బనకచర్ల లింకు ప్రాజెక్టు చేపట్టకుండా చూడాలని కోరింది. కేటాయింపుల కంటే ఎక్కువ నీళ్లు వాడొద్దనేది ముఖ్యమైన అంశం అని మంత్రి ఉత్తమ్ అన్నారు. ఏపీ ప్రభుత్వం అనేకసార్లు ఉల్లంఘనలకు పాల్పడింది. వాటిని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకొచ్చాం. స్టాప్ వర్క్ ఆర్డర్‌ను అమలు చేయడం లేదని తెలిపాం. ఏపీకి కేటాయించింది 484.5 టీఎంసీలు.. కానీ ఎక్కువగా ఉపయోగించుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. గోదావరి, కృష్ణా బోర్డులు, అపెక్స్ కౌన్సిల్ అనుమతులు లేకుండా ఏపీ ప్రభుత్వం ముందుకెళ్తోందని కోర్టు దృష్టికి తీసుకెళ్లాం. ముందు డిజైన్ చేసినదాని కంటే అదనంగా ఏమీ చేయడానికి వీల్లేదని వాదించాం. పోలవరం ప్రాజెక్టు ఒరిజినల్ ఫామ్‌కు అదనంగా మార్పులు చేయడానికి వీల్లేదని వాదనలు వినిపించాం అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు.

## చలానా పడగానే.. ఖాతాలో కట్ కావాలి

(మొదటిపేజీ తరువాయి)

చూడాలన్నారు. యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 'అరైవ్ అలైవ్' రోడ్ సేఫ్టీ ప్రచార కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. వాహనం పై చలాన్ పడిన వెంటనే బ్యాంక్ ఖాతా నుంచి డబ్బులు కట్ అయ్యేలా చూడాలన్నారు. యజమాని వాహనాన్ని రిజిస్ట్రేషన్ చేయించడానికి వచ్చినప్పుడే బ్యాంక్ ఖాతా వివరాలు తీసుకోండి. ఆ వివరాలు సింక్ చేయండి. చలాన్ పడిన వెంటనే ఆటోమేటిక్‌గా డబ్బులు ఖాతా నుంచి కట్ కావాలని రేవంత్ అన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల దేశ జీడీపీలో 3 శాతం మేర నష్టం జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రతి నిమిషానికో రోడ్డు ప్రమాదం జరుగుతోందని, 3 నిమిషాలకో ప్రాణం పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాద నివారణకు పోలీసుశాఖ ప్రణాళిక చేపట్టిందన్నారు. రాష్ట్ర పోలీసు వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని చెప్పారు. సమాజంలో కొందరి నిర్లక్ష్యం మరొకరికి ప్రాణాపాయంగా మారుతోంది. రోడ్డు ప్రమాదాలపై విద్యార్థి దశలోనే అవగాహన కల్పించాలి. ఫిజికల్ క్రైమ్‌తో పాటు సైబర్ నేరాలు భారీగా పెరిగిపోయాయి. సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ అగ్రస్థానంలో ఉంది. డ్రగ్స్ నియంత్రణకు ఈగల్ ఫోర్స్ ఏర్పాటు చేశాం. వీటి నియంత్రణలో హైదరాబాద్ ప్రథమ స్థానంలో ఉందని రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రమాదాల నివారణ కోసం అరైవ్ అలైవ్ అనే ఈ ఉద్యమాన్ని ప్రారంభిస్తున్నామని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. ఇందులో పోలీసులు, రవాణా శాఖ పని మాత్రమే కాదు.. ప్రజాప్రతినిధులు, ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. గతేడాది రోడ్డు ప్రమాదాలు పెరిగినా.. విస్తృత అవగాహనతో మరణాల సంఖ్య తగ్గిందని చెప్పారు. అందరూ కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. జనవరి 13 నుంచి 24 వరకు పది రోజుల పాటు అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మంత్రి పొన్న ప్రభాకర్, డిజిపి శివధర్ రెడ్డి, సివి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగంలో గేమ్ ఛేంజర్‌గా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్

(మొదటిపేజీ తరువాయి)

పూర్తిగా జిల్లా కలెక్టర్లదేనని ఆయన తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్లకు ప్రాజెక్టుకు సంబంధించి కీలక ఆదేశాలు జారీ చేశారు భట్టి. స్కూల్స్ నిర్మాణ బాధ్యత పూర్తిగా జిల్లా కలెక్టర్లదేనన్నారు. పనులు పూర్తి చేయడానికి క్యాలెండర్ ఖరారు చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. ప్రతి వారం ప్రగతి సమీక్ష జరపాలని.. నిధులకు ఎలాంటి ఇబ్బంది లేదని, ప్రతి 15 రోజులకు బిల్స్ పేమెంట్ చేస్తామని భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. ఈ ఆదేశాల ద్వారా ప్రాజెక్ట్ అమలులో వేగం, జవాబుదారీతనం, పారదర్శకత ఉండేలా చూస్తున్నామని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి ఎక్కువ సంఖ్యలో స్కూల్స్ అందుబాటులోకి తీసుకురావాలని డిప్యూటీ సీఎం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. కాగా, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ తెలంగాణ ప్రభుత్వ డ్రీమ్ ప్రాజెక్ట్‌గా చెబుతున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్ అన్నీ ఒకే చోట ఏర్పాటు చేయడం ద్వారా సామాజిక సమానత్వం, సమగ్ర విద్యా అవకాశాలు అందరికీ అందుబాటులోకి రావాలనేది ఈ ప్రాజెక్ట్ లక్ష్యం. దేశంలోనే రోల్ మోడల్‌గా, గేమ్ ఛేంజర్‌గా నిలిచేలా ఈ స్కూల్స్ రూపకల్పన చేస్తున్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఆధునిక సౌకర్యాలు, స్పోర్ట్స్, ఎక్స్‌ట్రా-కరిక్యులర్ యాక్టివిటీస్‌తో విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఈ స్కూల్స్ దోహదపడతాయని రేవంత్ ప్రభుత్వం గట్టిగా నమ్ముతోంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 105కి పైగా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చేపట్టబడుతోంది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒకటి చొప్పున స్కూల్స్ ఏర్పాటు చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. ఈ ప్రాజెక్ట్‌కు వేల కోట్ల రూపాయలు కేటాయించారు. బడ్జెట్‌లో రూ.11,600 కోట్లు, మరిన్ని దశల్లో రూ.21,000 కోట్ల వరకు ఖర్చు అవుతుందని అంచనా. ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ద్వారా కుల, మత, ఆర్థిక వివక్షలు తొలగి, అందరూ ఒకే వేదికపై చదువుకునే అవకాశం లభిస్తుంది. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగా విద్యను సమానత్వ సాధనంగా మార్చడమే ఈ ప్రాజెక్ట్ లక్ష్యం. ఇవి కేవలం భవనాల నిర్మాణం కాదు.. సమాజంలో సామరస్యం, సమాన అవకాశాలు, భవిష్యత్ తరాల బలోపేతం కోసం చేపట్టిన విప్లవాత్మక అడుగని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేసిన సంగతి తెలిసిందే.

## అబద్ధపు హామీల అధికారానికి రెండేళ్లు



ఉద్ధరిస్తాడని సిఎం రేవంత్‌పై విరుచుకుపడ్డారు. మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గెలిచిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు అభినందనలు తెలియజేశారు. పోరాడి ఓడిన వారిని కూడా అభినందించారు. ఆ తర్వాత ఆయన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా రాష్ట్రాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయకపోవడంపై మాట్లాడారు. 'గతంలో నేను మున్సిపల్ మంత్రిగా పనిచేసిన. 2014 కంటే ముందు మహబూబ్ నగర్ పట్టణం ఎట్లుండే ఇయ్యాల ఎట్లున్నది.. అనేది చూస్తున్న మీ అందరికీ తెలుసు. ఒక్క మహబూబ్‌నగరే కాదు, నారాయణపేట, వనపర్తి, నాగర్‌కర్నూల్, గద్వాల్ ఇలా ఈ జిల్లాలో ఏ పట్టణం చూసినా ఎట్ల అభివృద్ధి చెందినయో మీరందరూ చూసింద్రు. ఈ పట్టణాలు 2014కు ముందు ఎట్టుండె, ఇప్పుడు ఎట్టున్నయో మీరు గమనించండి. కేసీఆర్ నాయకత్వంలో ఒక్కటి రెండు కాదు, అన్ని పట్టణాలను అభివృద్ధి చేసుకున్నం. అన్ని పల్లెలను అభివృద్ధి చేసుకున్నం' అని చెప్పారు. 'పట్టణ ప్రగతి, పల్లె ప్రగతి కార్యక్రమాల కింద.. పల్లె, పట్టణం అన్న తేడా లేకుండా బ్రహ్మాండంగా అభివృద్ధి చేసినం. సరే అసెంబ్లీ ఎన్నికల్లో మనం కొద్ది తేడాతో ఓడిపోయినం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లయ్యింది. ఎక్కడేసిన గొంగడి అక్కడే అన్నట్లు ఒక్క పని కూడా కొత్తగా చేసింది లేదు. పల్లెల్లో కేసీఆర్ నాయకత్వంలో ట్రాక్టర్‌లు పెట్టి, నీటి ట్యాంకర్‌లు పెట్టి, చెట్లు పెట్టి, ఇంటింటికి నల్లా పెట్టి, ప్రతి పల్లె వీధుల్లో స్ట్రీట్ లైట్‌లు పెట్టి, డంపింగ్ యార్డులు పెట్టి, వైకుంఠధామాలు కట్టి, పల్లె ప్రకృతి వనాలు కట్టి బ్రహ్మాండమైన అభివృద్ధిని కేసీఆర్ చూపించారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో ట్యాంకర్లలో నీళు లేవు, ట్రాక్టర్‌లో డీజిల్ లేదు. వీధుల్లో లైట్లు వెలుగుతలేవ్' అని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధిని చూస్తావుంటే తనకు కడుపు నిండిన భావన కలిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇవాళ మహబూబ్‌నగర్ జిల్లాలో బీఆర్ఎస్ సర్పంచులతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో మహబూబ్ నగర్ జిల్లాలో జరిగిన అభివృద్ధిని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు అయినా ఏం చేశారని ప్రశ్నించారు. నారాయణపేట, మహబూబ్‌నగర్ జిల్లాల ఉమ్మడి నాయకులంతా కలిసి ఇవాళ ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించడాన్ని మెచ్చుకున్నారు. 'దాదాపు నాలుగైదు కిలోమీటర్లు ర్యాలీ తీశారు. నాకు ఆ ర్యాలీని చూస్తావుంటే 2028 ఎలక్షన్ అయిపోయింది.. మనం గెలిచినాము.. కేసీఆర్ గారు మళ్లీ ముఖ్యమంత్రి అయినారు అన్నట్లుగా అనిపించింది' అన్నారు. ఆరేడు వేల మోటార్ సైకిళ్లతోటి బ్రహ్మాండంగా ర్యాలీ తీసింద్రని పార్టీ శ్రేణులను ప్రశంసించారు. 'ర్యాలీగా వస్తుంటే శ్రీనివాస్ గౌడ్ బీఆర్ఎస్ హయాంలో మనం నిర్మించిన ఒక్కో ప్రభుత్వ భవనాన్ని చూపిస్తూ వచ్చాడు. అవన్నీ చూస్తే నాకు కడుపు నిండినట్లు అయ్యింది. మహబూబ్‌నగర్ పట్టణం ఒకప్పుడు ఎట్లుండే, ఇప్పుడు ఎట్లున్నదో మీరందరూ చూస్తా ఉన్నారు.

# దివ్యాంగులకు మానవీయ కోణంలో సహకారం అందిస్తున్నాం

- ప్రణామ్ కార్యక్రమంతో వృద్ధులను ఆదుకోవాలనే నిర్ణయం
- తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో 15 శాతం కోత
- 'బాల భరోసా' పథకం, 'ప్రణామ్' డే కేర్ సెంటర్ల ప్రారంభంలో సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, జనవరి 12 :** దివ్యాంగులకు మానవీయ కోణంలో సహకారం అందిస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజాభవన్‌లో జరిగిన కార్యక్రమంలో 'బాల భరోసా' పథకం, 'ప్రణామ్' డే కేర్ సెంటర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రతిభావంతులకు సహాయ ఉపకరణాలను ఉచితంగా పంపిణీ చేశారు. దాదాపు రూ. 50 కోట్లతో పరికరాలను అందించామని రేవంత్ తెలిపారు. ప్రభుత్వం మీ కోసం ఉందని చెప్పడానికే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వెల్లడించారు. ప్రణామ్ కార్యక్రమంతో వృద్ధులను ఆదుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో 10 నుంచి 15 శాతం కోత విధిస్తాం. ఈ బ్జడెట్ సమావేశాల్లో బిల్లు తీసుకొస్తున్నాం. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసేవారిని మనమే దారిలోకి తీసుకురావాలి. కన్నవారి పట్ల బాధ్యత లేనివారికి సమాజంపై ఏం బాధ్యత ఉంటుందని రేవంత్ అన్నారు. దివ్యాంగులు ఒకరినొకరు పెళ్లి చేసుకుంటే రూ. 2 లక్షల ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించారు. వారిని ఇతరులు పెళ్లి చేసుకున్నా ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో దివ్యాంగులకు సముచిత స్థానం ఇస్తాం. క్రీడల్లో రాణించినవారికి ఉద్యోగాలు ఇస్తాం. ప్రభుత్వం కల్పించే అవకాశాలను ఉపయోగించు కుంటూ ఎదగాలి. ఈ ప్రాంతంలో ప్రత్యేక ప్రతిభావంతులకు జైపాల్ రెడ్డి స్ఫూర్తి. మా ప్రభుత్వంలో ట్రాన్స్‌జెండర్లకు కూడా ప్రభుత్వ ఉద్యోగాలు, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. కోఆప్షన్ సభ్యులుగా ట్రాన్స్‌జెండర్‌ను కార్పొరేటర్‌గా నామినేట్ చేయాలని మంత్రులను కోరుతున్నా. అలాగే మున్సిపాలిటీల్లో కోఆప్షన్ సభ్యులుగా నామినేట్ చేయాలి. ట్రాన్స్‌జెండర్ సమస్యలను వాళ్లే చెప్పుకొనే అవకాశం ఇవ్వాలి. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికీ వైద్యం అందించాలనేదే ఈ ప్రభుత్వ లక్ష్యం. తెలంగాణ సమాజం స్వేచ్ఛను, సామాజిక న్యాయం, సమాన అవకాశాన్ని కోరుకుంటుంది దాదాపు వందేళ్ల తర్వాత రాష్ట్రంలో కులగణన జరిగింది. కులాల జనాభా ఆధారంగా నిధులు కేటాయించాలి. మా ఒత్తిడితోనే కేంద్రం కుల గణన చేస్తోందని సీఎం రేవంత్ వెల్లడించారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, రాజనర్సింహ, సీతక్క తదితరులు పాల్గొన్నారు.



## పిజెఆర్‌కు సిఎం రేవంత్ ఘన నివాళి

**హైదరాబాద్, జనవరి 12 :** దివంగత కాంగ్రెస్ నేత, మాజీమంత్రి పి. జనార్దన్ రెడ్డి జయంతి సందర్భంగా ఖైరతాబాద్ సర్కిల్ లోని ఆ మహనీయుడి విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పిజెఆర్ పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచన నేతగా కొనియాడారు. ఆయన ప్రజల కోసం నిరంతరంగా పాటుపడ్డారని అన్నారు. పేదల సమస్యలపై అలుపెరగని పోరాటం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పిజెపి తనయ విజయా రెడ్డి,మంత్రి దామోర రాజనర్సింహ, ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కూడా పాల్గొని పిజెఆర్‌కు నివాళి అర్పించారు.



## హాకీ ప్రపంచ కప్ క్వాలిఫయర్స్- 2026 పోస్టర్ విడుదల

**హైదరాబాద్, జనవరి 12 :** అంతర్జాతీయ హాకీ ప్రపంచ కప్ క్వాలిఫయర్స్-2026 పోస్టర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేసారు. ఈ కార్యక్రమానికి మంత్రి వాకిటి శ్రీహరి, ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, ఉన్నతాధికారులు హాజరయ్యారు.



## బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డికి షాక్

### 5 కోట్ల ఆస్తులు సీజ్ చేసిన ఐటి శాఖ

**జనగామ, జనవరి 12 :** జనగామ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి చెందిన రూ. 5కోట్ల విలువైన ఆస్తులను ఐటీ అధికారులు అటాచ్ చేశారు. బినామీ యాక్ట్ కింద సిద్ధిపేట, జనగామలో ఆయనకు చెందిన పలు విలువైన ఆస్తులను అటాచ్ చేస్తూ ఐటీ అధికారులు సోమవారం ఈ నిర్ణయం తీసుకున్నారు. గతంలో తన కుమార్తె తుల్జా భవానీ రెడ్డి పేరు మీద జనగామ, సిద్ధిపేటలో ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి పలు భూములు కొనుగోలు చేశారు. దీనిపై ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో ఐటీ అధికారులు రంగంలోకి దిగి.. ఆ దిశగా విచారణ చేపట్టారు. తన కుమార్తెను బినామీగా పెట్టి ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి భారీగా భూములు కొనుగోలు చేసినట్లు ఐటీ అధికారులకు పలు ఆధారాలు లభ్యమయ్యాయి. ఆ క్రమంలో ఈ భూముల కొనుగోలుపై యాదగిరిరెడ్డి కుమార్తె తుల్జా భవానీరెడ్డిని విచారించారు. ఈ భూములు కొనుగోలు చేసేందుకు నగదు ఎక్కడి నుంచి వచ్చిందంటూ తుల్జా భవానీ రెడ్డిని ఐటీ అధికారులు ప్రశ్నించారు. ఆ నగదు ఎక్కడి నుంచి వచ్చిందో తనకు తెలియదని ఐటీ అధికారులకు ఆమె వెల్లడించింది. తన తండ్రి సంతకం పెట్టమని చెబితే నే.. తాను ఈ భూములకు చెందిన సేల్ డీడ్‌పై సం తకం చేశానంటూ ఐటీ అధికారులకు తుల్జా భవానీ దేవి వివరించారు. ఆమె చెప్పిన స్టేట్‌మెంట్‌ను ఐటీ శాఖ ఉన్నతాధికారులు రికార్డు చేశారు. ఈ స్టేట్‌మెం ట్ ఆధారంగా సిద్దిపేట, జనగామలో రూ. 5కోట్లు విలువైన ఆస్తులను ఐటీ శాఖ అధికారులు ఫ్రీజ్ చేశారు.

## మాజీ సిఎం రోశయ్య సతీమణి కన్నుమూత

**హైదరాబాద్, జనవరి 12 :** దివంగత మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య సతీమణి కొణిజేటి శివలక్ష్మి(86) కన్నుమూశారు. ఆమె మరణం తెలుగు రాష్ట్రాల్లో విషాదాన్ని నింపింది. శివలక్ష్మి సోమవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. కొంతకాలంగా ఆమె వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్నారు. ఈ క్రమంలోనే హైదరాబాద్ అమీర్‌పేటలోని తన నివాసంలో కన్నుమూశారు. శివలక్ష్మి మరణం వారి కుటుంబంలోనే కాకుండా, రాజకీయ వర్గాల్లోనూ తీవ్ర విషాదం నింపింది. శివలక్ష్మి మరణ వార్త తెలియగానే తెలుగు రాష్ట్రాల రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అమీర్‌పేటలోని రోశయ్య నివాసానికి అభిమానులు, కార్యకర్తలు భారీగా చేరుకొని ఆమె పార్థివ దేహానికి నివాళులు అర్పిస్తున్నారు. రోశయ్యకు శివలక్ష్మి అండగా ఉంటూ, ఆయన రాజకీయ ఎదుగుదలలో కీలక పాత్ర పోషించారని బంధుమిత్రులు తెలిపారు. రోశయ్య సుదీర్ఘ కాలం పాటు రాష్ట్ర రాజకీయాల్లో చక్రం తిప్పినప్పటికీ.. శివలక్ష్మి తెర వెనకే ఉంటూ కుటుంబాన్ని చక్కదిద్దేవారని బంధుమిత్రులు చెబుతున్నారు.

## పేదల భూములకు రక్షణ కల్పిస్తాం

- భూములు అమ్మి డబ్బులు జమ చేసుకునే ఆలోచన లేదు
- కూకట్‌పల్లిలో రిజిస్ట్రార్ కార్యాలయానికి పొంగులేటి శంకుస్థాపన



**హైదరాబాద్, జనవరి 12 :** తమ ప్రభుత్వం పేదల భూములకు రక్షణ కల్పించే చర్యలు తీసుకుంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యానించారు. అవుటర్ రింగ్ రోడ్డు లోపల 39 సబ్ రిజిస్టార్ కార్యాలయాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. వాటిని 12 క్లస్టర్‌లుగా విభజించి ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్టర్ కార్యాలయాలు నిర్మిస్తున్నామని చెప్పుకొచ్చారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు వీటి నిర్మించేందుకు ముందు కురావడం అభినందనీయమని ఆయన ప్రశంసించారు. కూకట్‌పల్లిలో ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. డబ్బే తమ ప్రభుత్వానికి ప్రాధాన్యం కాదని స్పష్టం చేశారు. భూములు అమ్మి ఖజానా నింపే ఆలోచన ప్రభుత్వానికి లేదని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తోందన్నారు. ఎక్కడైనా ప్రభుత్వ అవసరాలకు భూములు తీసుకుంటే డబ్బులతో పాటు వారికి ఇళ్లను నిర్మించి ఇస్తామని మంత్రి పేర్కొన్నారు. హౌసింగ్ కాలనీల్లో.. 40ఏళ్ల క్రితం వేసిన లేఅవుట్లలో ఖాళీ స్థలాలు బై నంబర్స్ వేసి ఆక్రమిస్తున్నారని ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడలేదని మరికొన్ని చోట్లా వేలం వేస్తున్నారని చెప్పుకొచ్చారు. ఈ ప్రభుత్వం తలుచుకుంటే కాపడకపోవడం అనేది ఉండదని ఆయన అన్నారు. అలాంటి భూములు వేలం వేయకుండా పార్కులు చేసి ప్రభుత్వం రక్షించాలను సూచించారు. పోలీస్ స్టేషన్లు.. భూముల పంచాయతీలు పరిష్కరించే కేంద్రాలుగా మారొద్దని ఆయన కోరారు. 40ఏళ్ల క్రితం పేదలకు ఇచ్చిన స్థలాలను బ్రోకర్లు కబ్జా చేస్తున్నారని ఎంపి ఈటల రాజేందర్ ఆరోపణలు చేశారు పేదలు కొనుక్కున్న భూములకు రక్షణ కల్పించాలని సూచించారు. పేదలు కొన్న భూములకు పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ ప్రభుత్వం ధనికుల కోసం పనిచేయడం కాదని.. పేదల సమస్యలు పరిష్కరించాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు.

## సుప్రీం సాక్షిగా రేవంత్ ద్రోహబుద్ధి

- పోలవరం-నల్లమల్ల సాగర్ ప్రాజెక్టుకు లైన్ క్లియర్
- అర్హత లేని పిటిషన్ వేసి తెలంగాణకు ద్రోహం
- మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపణ



**హైదరాబాద్, జనవరి 12 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్రోహ బుద్ధి సుప్రీంకోర్టు సాక్షిగా బట్టబయలయ్యిందని మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు. పోలవరం-నల్లమల్ల సాగర్ ప్రాజెక్ట్ కేసులో తెలంగాణ దాఖలు చేసిన పిటిషన్ విచారణకు అర్హత లేదని సోమవారం సుప్రీం కోర్టు తేల్చి చెప్పింది. ఈ విషయంపై హరీష్ రావు ఒక వీడియోను విడుదల చేశారు. నాడు బీఆర్ఎస్ హయాంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో రైతులతో రిట్ వేయించి మరీ ఏపీ ప్రభుత్వం ప్రాజెక్టుకు స్టే సాధిస్తే, ఇక్కడి చేతగాని కాంగ్రెస్ సర్కారు మాత్రం ఉద్దేశపూర్వకంగానే విచారణ అర్హత లేని పిటిషన్ వేసి తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. ఈ మాత్రం దానికి ఉత్తమ్ కుమార్ సూటు బూటు వేసుకొని ఢిల్లీ దాకా పోవాల్సిన అవసరం ఉందా? అంటూ ప్రశ్నించారు. సివిల్ సూట్ ÷ల్ చేస్తామని తెలంగాణ ప్రభుత్వం చెప్పడం అంటే, పోలవరం నల్లమల సాగర్ ప్రాజెక్టు కట్టుకోవడానికి ఏపీకి గడువు ఇవ్వడమేనని స్పష్టం చేశారు. ఏపీ, తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక వాదనలు కూడా వినడం అనేది ఏండ్లు గడిచినా ముగియని కథేనని అన్నారు. బలహీనమైన రిట్టు వేసి సంక్రాంతి పండుగ సందర్భంగా రేవంత్ చంద్రబాబుకు గురు దక్షణ చెల్లించుకున్నాడని విమర్శించారు. గురుదక్షిణ కోసం తెలంగాణకు ద్రోహం చేస్తుంటే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదు. తప్పుకుండా పోరాటం చేస్తామని హరీష్ రావు వెల్లడించారు.

## భారత్ సరిహద్దుల్లో డ్రోన్లతో పాక్ కవ్వింపు

### సమర్థంగా తిప్పికొట్టిన భారత బలగాలు

**శ్రీనగర్, జనవరి 12 :** భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'తో కొద్దికాలంగా స్తబ్దుగా ఉన్న పాకిస్థాన్ మరోసారి కవ్వింపులకు దిగింది. జమ్మూకశ్మీర్‌లోని లైన్ ఆఫ్ కంట్రోల్ వెంబడి రాజౌరీ జిల్లా నౌషెరా సెక్టార్‌లో ఆదివారం రాత్రి అనుమానాస్పదంగా ఐదు డ్రోన్లు సంచరిస్తున్నట్టు భారత సైన్యం గుర్తించింది. వెంటనే అప్రమత్తమైన భద్రతా బలగాలు వాటిని తిప్పికొట్టాయి. ఈ ఘటనలో ఎలాంటి ఆస్తినష్టం కానీ, ప్రాణనష్టం కానీ జరగలేదు. భారత సైనిక వర్గాల సమచారం ప్రకారం, పాకిస్థాన్ ఆర్మీకి చెందిన కొన్ని డ్రోన్లు ముఖ్యంగా నౌషెరా-రాజౌరీ సెక్టార్‌లో సంచరిస్తున్నట్టు గుర్తించారు. దీంతో వెంటనే సైనిక విభాగాలు ఆపరేషన్ ప్రారంభించాయి. మీడియం, లైట్ మిషన్‌గన్‌లతో కాల్పులు జరిపాయి. పాక్ డ్రోన్ కదలికలతో ఎల్‌ఓసీ, అంతర్జాతీయ సరిహద్దుల వెంబడి భద్రత, నిఘాను మరింత కట్టుదిట్టం చేశామని, భారత బలగాలు అత్యంత అప్రమత్తంగా ఉన్నాయని సెక్యూరిటీ అధికారులు చెప్పారు. గత ఏడాది మే 7న పాకిస్థాన్‌పై భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పలు పాక్ డ్రోన్లను కూల్చేసింది. అప్పటి నుంచి డ్రోన్ల సంచారం తగ్గింది. అయితే తిరిగి డ్రోన్ల కదలికలు కనిపించడంతో ఉగ్రవాద గ్రూపులకు మద్దతుగా మాదక ద్రవ్యాలు, ఆయుధాలు జారవిడిచేందుకు డ్రోన్లను ఉపయోగించినట్టుగా అనుమానిస్తున్నారు. దీంతో భద్రతా బలగాలు పలు ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టారు.



## సమ్మక్క-ది గ్లోరీ ఆఫ్ మేడారం

### పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి సీతక్క

**హైదరాబాద్, జనవరి 12 :** సమ్మక్క-ది గ్లోరీ ఆఫ్ మేడారం పుస్తకాన్ని మంత్రి సీతక్క ఆవిష్కరించారు. సమాచార పౌర సంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్ కన్నెకంటి వెంకటరమణ వెలువరించిన సమ్మక్క ది గ్లోరీ ఆఫ్ మేడారం అనే పుస్తకాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, శ్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ ఆవిష్కరించారు. మేడారంలో జరిగిన ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి సీతక్కతో పాటు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర, మేడారం వడ్డే పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు, ములుగు డిపిఆర్‌ఓ రఫీ తదితరులు ఈ ఆవిష్కరణ సభలో పాల్గొన్నారు. మేడారం జాతర ను కళ్ళ ముందుంచేలా విస్తృత సమాచారంతో కూడిన ఈ సమ్మక్క గ్లోరీ ఆఫ్ మేడారం పుస్తకం వెలువరిం చడం పట్ల రచయితను మంత్రి సీతక్క అభినందించారు. మేడారం జాతరలో గిరిజన సంస్కృతీ, సాంప్రదాయాలు, మొక్కులు, జాతర జరిగే తీరు, వివిధ రాష్ట్రాలనుండి వచ్చే గిరిజన జాతుల సంస్కృతీ సాంప్రదాయాలు, మీడియా కవరేజి, జాతరలో ఎదురయ్యే ఇబ్బందులు... ఇలా భిన్న అంశాలపై ఈ సమ్మక్క పుస్తకం ముద్రించడం జరిగింది.

## కృష్ణా, గోదావరి జలాలు ఆంధ్రాకు తాకట్టు

### మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి విమర్శలు



**హైదరాబాద్, జనవరి 12 :** కాంగ్రెస్ ప్రభుత్వం కృష్ణా, గోదావరి జలాలను ఆంధ్రాకు తాకట్టు పెడుతున్నదని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి విమర్శించారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన ఆయన.. కాంగ్రెస్ నాయకులు కేవలం పదవుల కోసం, రాజకీయ ప్రయోజనాల కోసమే కృష్ణా, గోదావరి జలాలను ఆంధ్రాకు తాకట్టు పెడుతున్నరని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా నిర్మిస్తున్న పోలవరం-నల్లమల సాగర్‌పై తెలంగాణ ప్రభుత్వం చంద్రబాబు నాయుడు డైరెక్షన్‌లో సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిందని, ఆ బలహీనమైన పిటిషన్ చెల్లదని సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసిందని జగదీష్‌రెడ్డి ఎద్దేవా చేశారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కనుసన్నల్లో ఈ దుర్మార్గం అంతా జరుగుతున్నదని తెలిపారు. హంగు ఆర్భాటంతో సుప్రీంకోర్టుకు వెళ్లిన తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. బయటకు వచ్చిన తర్వాత మొహం చూపించకుండా వెళ్ళిపోయాడని అన్నారు. సుప్రీంకోర్టులో విచారణ అర్హత లేని పిటిషన్ వేసినప్పుడే వీళ్లకు తెలంగాణ ప్రయోజనాలపట్ల సోయి లేదనే విషయం తెలిపోయిందని విమర్శించారు. ముఖ్యమంత్రికి, మంత్రులకు వాటాల పంచాయతీ, ఢిల్లీకి మూటలు పంపించడమే సరిపోతుందని అన్నారు. రాష్ట్ర సర్కారులోని ఏ శాఖలో ఏం జరుగుతుందో మంత్రులకే తెలియడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం దొంగల చేతిలో ఉన్నదని వ్యాఖ్యానించారు.

# జల రాజకీయాలను తిప్పికొట్టాలి!



**నదీజలాల విషయంలో ఇరు తెలుగు రాష్ట్రాలు సంయమనంతో ముందుకు సాగాల్సిన తరుణమిది. జల జగడాలు మంచిది కాదు. ఈ రగడతో ప్రజలను సెంటిమెట్‌తో ముంచాలని చూస్తే మూల్యం చెల్లించుకోక తప్పదు. ఎందుకంటే నీళ్లు కోసమే తెలంగాణ పోరాటం సాగింది. ఇందులో అనుమానాలు లేవు. అందువల్ల నీటి కోసం ప్రతిపక్షాలు చేసే విమర్శలకు లోను కావద్దు. వారి రాజకీయాలకు బలి కావద్దు. ఎపిలో జగన్, తెలంగానలో బిఆర్ఎస్ జలజగడాలతో రాజకీయం చేయచూస్తున్నాయి. వీరి మాటలను తిప్పికొట్టాలి. సమస్యలను గుర్తించి పరిష్కరించుకోవాలి. ఇకపోతే తెలుగు రాష్ట్రాల సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు కూడా జలజగడాలకన్నా పరిష్కారాలే ముఖ్యమని అంటున్నారు. అందువల్ల వాటిని అనుసరించడమే శ్రేయస్కరం. వృధాగా పోతున్న జలాలను పరిరక్షించుకోవడంలో వ్యూభాత్మకంగా అడుగులు వేయాలి.**

నదీజలాలలను ఎంతగా ఒడిసిపడితే అంత మంచిది. ఎండిన బీళ్లను తడపాలి. నదుల్లో నీరంతరాయంగా నీరు పారేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. అయితే తెలుగునాట జల రాజకీయాలు మరింత వికృతంగా మారుతున్నాయి. ఏ స్థాయిలో దుష్ప్రచారం చేయబోతున్నారో అర్థం చేసుకోవచ్చు. ఎవరి రాజకీయం వారిది. ప్రజల్లో భావోద్వేగాలను రెచ్చగొట్టగలిగి నప్పుడే రాజకీయ నాయకులు తమ పబ్బం సాధ్యమవు తుంది. తెలంగాణ ప్రజలు నీళ్లతో త్వరగా కనెక్టవుతారు. అందుకే కేసీఆర్ అండ్ కో జల వివాదాన్ని తెర మీదకు తెచ్చారు. అలాగే జగన్ కూడా తన హయాంలో నిలిచిపోయిన రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని చంద్రబాబు ఆపారని ప్రచారం చేస్తున్నారు. ఎప్పుడో నిలిచిపోయిన ఈ పథకం గురించి బిఆరెస్ నేతలు పెడబొబ్బలు పెడుతున్నారు. తెలంగాణకు అన్యాయం జరుగుతోందని కెటిఆర్,హరీష్ రావులు విమర్శించడం హాస్యాస్పదం. సమాజంలో విద్వేషాలు రగిలించడానికి పెద్దగా శ్రమ పడాల్సిన అవసరం లేదు. తెలుగు రాష్ట్రాల మధ్య ప్రస్తుతం నడుస్తున్న జల వివాదంలో ప్రతిపక్షాలు తమవంతు పాత్రను పోషిస్తున్నాయి.. రాయలసీమ ఎత్తిపోతల పథకంపై విపక్ష జగన్ మోహన్ రెడ్డి ఇప్పుడు రాజకీయం మొదలు పెట్టారు. ఈ పథకాన్ని చంద్రబాబు అధికారంలోకి వచ్చాక ఆపేశారని జగన్ ఆరోపించారు. జగన్ మీడియాలో ఆంధ్రప్రదేశ్ ద్రోహిగా చంద్రబాబును చిత్రీకరిస్తుండగా, కేసీఆర్ సొంత మీడియాలో చంద్రబాబును నీటి దొంగగా, తెలంగాణ ద్రోహిగా చిత్రీకరిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు అక్రమంగా నీటిని తరలించుకుపోవడం ద్వారా చంద్రబాబు తెలంగాణకు ద్రోహం చేస్తున్నారని ప్రచురిస్తున్నారు. ఈ ఇరువురు నాయకుల సొంత మీడియాలో చేస్తున్న ప్రచారంలో నిజానిజాలఅఉ ఎలా ఉన్నా కవాలని చేస్తున్న ఈ ప్రచారం కారణంగా ప్రజల్లో విద్వేషం రెచ్చొగొటటే ప్రయత్నాలు మొదలయ్యాయి.

బిఆర్ఎస్ మీడియా ప్రకారం స్వరాష్ట్రం కోసం చంద్రబాబు జల చౌర్యానికి పాల్పడుతున్నారు. జగన్ మీడియా ప్రకారం ఆంధ్రప్రదేశ్‌కు ద్రోహం చేస్తూ తెలంగాణకు చంద్రబాబు మేలు చేస్తున్నారు. తమ రాజకీయ ప్రయోజనాల కోసమే వారు అలాంటి కథనాలను వండి వారుస్తున్నారన్నది వేరుగా చెప్పనక్కరలేదు. పాలకులు ఎవరైనా తమ స్వరాష్ట్రాల ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించలేరు. ఎంతటి జటిలమైన సమస్యనైనా చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చు. జలవివాదాలపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఎపి సీఎం చంద్రబాబు నాయుడు చేసిన ప్రకటనలు హుందాగా ఉన్నాయి. వివాదం పరిష్కారం కాకూడదన్న కోరిక కేసీఆర్, జగన్ రెడ్డిలకు ఉండవచ్చునుగానీ వారికి ఆ అవకాశం ఇవ్వకుండా సంయమనంతో వ్యవహరించవలసిన బాధ్యత ఇరు రాష్ట్రాల సిఎంలపై ఉంది. స్థానిక ఎన్నికలు సమీపించే కొద్దీ ఇలాంటివి మరికొన్నింటిని తెరమీదకు తెస్తారు. ఈ విషయంలో కేంద్రం కూడా చోద్యం చూడడం సరికాదు. కోర్టు గడపలు ఎక్కడం కూడా మంచిది కాదు. ఇరు రాష్ట్రాల జలవివాదాలపై ఉన్నతస్థాయి కమిటీకి పర్యవేక్షణ అప్పగించాలి. సముద్రంలోకి వృథాగా పోతున్న నీటిని రాయలసీమకు తరలించి ఆ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే పోలవరం- నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్ట్ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ చెబుతోంది.

గోదావరి బేసిన్‌లో ఆంధప్రదేశ్ దిగువ ప్రవాహ రాష్ట్రం కావడంతో, ఇతర రాష్ట్రాల హక్కులకు భంగం కలగకుండా మిగిలిన వరద నీటిని వాడుకోవచ్చునని పేర్కొంన్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ సాధ్యాసాధ్యాలపై కేంద్రానికి నివేదిక సమర్పించారు. వారి సూచనల మేరకే మార్పులు చేస్తున్నారు. డీపీఆర్‌కు సంబంధించిన టెండర్లు కేవలం ముందస్తు సన్నాహక చర్య మాత్రమేనని పేర్కొన్నారు. చట్టపరమైన అన్ని అనుమతులు వచ్చాకే పోలవరం- నల్లమలసాగర్ ప్రాజెక్టు చేపడతామని ప్రభుత్వం ప్రకటించింది. గోదావరిపై పోలవరం- నల్లమల్ల సాగర్ లింక్ ప్రాజెక్ట్ చేపట్టేందుకు ఏపీ ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. గోదావరి నది ప్రవహించే చివరి రాష్ట్రం ఏపీ. తెలంగాణ నుంచి ఏపీలోకి ప్రవేశించే ఈ నీరు.. అంతర్వేది వద్ద సముద్రంలో కలుస్తుంది. ఈ నీటిని వృథాగా సముద్రంలో కలిసే కంటే.. ఆ మిగులు జలాలను పోలవరం- నల్లమల్ల లింక్ ప్రాజెక్ట్ ద్వారా రాయలసీమ పంపడం.. ఆ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు ఏపీ ప్రభుత్వం సన్నాహకాలు చేస్తోంది. అయితే ఈ లింక్ ప్రాజెక్టను తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. దాంతో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై సుప్రీం కోర్టును తెలంగాణ ప్రభుత్వం ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో కేసు విచారణ సుప్రీంకోర్టులో కొనసాగుతోంది. అయితే ఎలాంటి పొరపాట్లు లేకుండా ముందుకు సాగాల్సి ఉంది. ఇరు రాష్ట్రాలు కూర్చుని సమస్యలు పరిష్కరించాలి. ప్రజల్లో విద్వేషాలను రగిల్చేవారిపట్ల జాగ్రత్త వహించాలి.

# మకర సంక్రాంతిపై చర్చ

## సంక్రమణం 14నే అంటున్న పండితులు

**తిరుమల, జనవరి 12 :** పండగల తేదీలపై ఏటా కొన్ని విభేదాలు వస్తూనే ఉన్నాయి. ఏ రోజు ఏ పండగ అన్నది వివాదాలకు దారితీస్తోంది. తాజాగా సంక్రాంతి పర్వదినంపైనా కొంత చర్చ మొదలయ్యింది. మకర సంక్రాంతి.. ఏడాదిలో వచ్చే తొలి పండగే కాదు. అతి పెద్ద పండగల్లో ఇది కూడా ఒకటి. ఈ ఏడాది ఈ మకర సంక్రాంతి పండగ జనవరి 14 లేదా 15వ తేదీన జరుపుకోవాలా? అనే సందేహం చాలా మందిలో కలుగుతోంది. అదీకాక చాంద్రమానం ప్రకారం ఏడాదిలో దాదాపు అన్ని పండగలు జరుపుకుంటాం. కానీ సౌరమానం ఆధారంగా సంక్రాంతిని జరుపుకుంటాం. ఇంకా చెప్పాలంటే.. సూర్యుడు ధనస్సు రాశి నుంచి మకర రాశిలోకి ప్రవేశించే పవిత్ర ఘడియలనే మకర సంక్రాంతిగా అంతా పరిగణిస్తారు. ఈ ఏడాది 14న పవిత్ర స్నానాలు, దానధర్మాలు, సూర్య ఆరాధన చేయాలని పండితులు స్పష్టం చేస్తున్నారు. కొన్ని సంప్రదాయ పంచాంగాలు సూర్యోదయం ఆధారంగా నియమాలను అనుసరిస్తాయి. సూర్యుడు సాయంత్రం చాలా ఆలస్యంగా లేదా సూర్యాస్తమయం తర్వాత మకర రాశిలోకి ప్రవేశిస్తాడు. దాంతో పండగ మరుసటి రోజు జరుపుకుంటారు. కానీ ఈ ఏడాది జనవరి 14వ తేదీ మధ్యాహ్నామే ఈ మార్పు జరుగుతుంది. దాంతో ఈ పండగ బుధవారం అంటే.. జనవరి 14వ తేదీనే జరుపుకోవాలని అంటు న్నారు. దీని ప్రకారం మకర సంక్రాంతి వేడుకలకు జనవరి 14వ తేదీగా నిర్ణయించారు. ఆరోజు మధ్యాహ్నం 3.13 గంటలకు సంక్రాంతి ముహూర్తం వస్తుంది. ఈ నేపథ్యంలో ఆ రోజే పండగ జరుపుకోవాలని,. అంటే జనవరి 15వ తేదీ కాదన్నది సుస్పష్టం. అయితే ఇప్పటికే మకరసంక్రాంతి 15గా నిర్ణయించారు. ప్రభుత్వం కూడా అదేరోజు సెలవుగా పరిగణించింది. మకర సంక్రా ంతి వేళ.. సూర్యుడు దక్షిణాయణం ముగించుకుని.. ఉత్తరా యణం దిశగా ప్రారంభాన్ని సూచిస్తుంది. సూర్య భగవానుడి ప్రయాణ మార్పు ఆశ, కాంతి, సానుకూల శక్తిని తెస్తుందని అంతా ప్రగాఢంగా విశ్వసిస్తారు. ప్రత్యక్ష దైవం సూర్య భగవానుడికి కృతజ్ఞతలు తెలిపేందుకు సూర్యుడిని పూజిస్తారు. పేదవారికి వస్త్రాలు దానం చేస్తారు. తమిళనాడులో పొంగల్‌గా ఈ పండగ ను జరుపుకుంటారు. ఇది అనేక రోజుల పంట పండగా వారు భావిస్తారు.అసోంలో మాఘ్ బిహుగా జరుపుకుంటారు. పశ్చిమ బెంగాల్లో: పౌష్ పర్బన్ అని ఈ పండగను పిలుస్తారు. అయితే ఈ పండగ పేర్లు, ఆచారాలు భిన్నంగా ఉన్నప్పటికీ అన్ని వేడుకలు పంట శ్రేయస్సుతోపాటు కృతజ్ఞతతో ముడిపడి ఉంటాయి.



## సిఎం రేవంత్‌తో జార్ఖండ్ మంత్రి భేటీ

**హైదరాబాద్, జనవరి 12 :** సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జార్ఖండ్ ఆరోగ్యశాఖ మంత్రి డా. ఇర్ఫాన్ అన్సారీ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా సిఎం ఆయనకు స్వాగతం పలికి సత్కరించారు. తెలంగాణలో అమలువుతున్న అభివృద్ధి పనులపై వివరించారు.



## బిఆర్ఎస్‌లో చేరిన నర్సంపేట కాంగ్రెస్ నేత

**హైదరాబాద్, జనవరి 12 :** నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. దశాబ్ద కాలంగా కాంగ్రెస్ పార్టీలో కీలక నేతగా ఉన్న తక్కలపల్లి రవీందర్ రావు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. రవీందర్ రావు పదేళ్లుగా నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ కన్వీనర్‌గా, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. గతంలో ఆయన రెండుసార్లు ఎంపీపీగా , సింగిల్ విండో చైర్మన్‌గా పనిచేసి నియోజకవర్గంలో మంచి పట్టు సాధించారు. కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు , మోసపూరిత వైఖరిని నిరసిస్తూ, ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి పనులకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ప్రకటించారు. ఈ చేరిక నర్సంపేట నియోజకవర్గ రాజకీయాల్లో, ముఖ్యంగా నర్సంపేట మున్సిపాలిటీ , ఖానాపురం మండలాల్లో బీఆర్ఎస్ పార్టీకి కొండంత అండగా నిలుస్తుందని పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. క్షేత్రస్థాయిలో బలమైన క్యాడర్ ఉన్న రవీందర్ రావు పార్టీలోకి రావడం శుభపరిణామమని, రాబోయే రోజుల్లో పార్టీ మరింత పటిష్టం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు.

## ఓటర్ల జాబితా

# డిజిటలైజేషన్ పక్రియలో లోపాలు

### బెంగాల్ సర్ ప్రక్రియపై మమత అభ్యంతరం

**కోల్‌కతా, జనవరి 12 :** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు సంబంధించి పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ మరోసారి అభ్యంతరాలు లేవనెత్తారు. ఈ పక్రియ కోసం వినియోగిస్తున్న 2002 నాటి ఓటర్ల జాబితా డిజిటలైజేషన్ పక్రియలో లోపాలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. దీంతో నిజమైన ఓటర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈమేరకు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు లేఖ రాశారు. ఎస్ఐఆర్ మొదలు సీఈసీకి దీదీ లేఖ రాయడం ఇది ఐదోసారి. కృత్రిమ మేధ ఆధారంగా 2002 నాటి ఓటర్ల జాబితా డిజిటలైజేషన్ చేపట్టారు. అయితే, ఈ పక్రియ సందర్భంగా ఓటర్ల వివరాల్లో తీవ్ర తప్పిదాలు చోటుచేసుకున్నాయి. ఇది కాస్తా పెద్దఎత్తున డేటా మిస్‌మ్యాచ్‌కు దారితీసింది. దీంతో నిజమైన ఓటర్లు ఈ సమస్య బారిన పడ్డారు. ఓటర్ల జాబితా సవరణలకు సంబంధించి గత రెండు దశాబ్దాలుగా అనుసరించిన విధానాలను ఎన్నికల సంఘం పక్కనపెట్టింది. దీంతో ఓటర్లు తమ గుర్తింపును మళ్లీ నిరూపించుకోవాల్సి వస్తోంది. ఈసీ తన సొంత పద్ధతులను విస్మరించడం.. ఏకపక్షం, అహేతుకం, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం.ఎస్ఐఆర్ సమయంలో సమర్పించిన పత్రాలకు సరైన రసీదు ఇవ్వడం లేదు. ఈ పక్రియలోనే లోపం ఉంది. ఎస్ఐఆర్ విచారణ పక్రియ సైతం చాలావరకు యాంత్రికంగా, సాంకేతిక డేటా ఆధారంగానే కొనసాగుతోంది. సున్నితత్వం, మానవీయతను పట్టించుకోవడం లేదు. ఇది మన ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలను దెబ్బతీస్తోందని మమతా బెనర్జీ తన లేఖలో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. బెంగాల్‌లో ఎస్ఐఆర్‌లో భాగంగా 58 లక్షల మంది పేర్లను ఈసీ తొలగించిన విషయం తెలిసిందే.





## ప్రభుత్వ ఉద్యోగులకు సంక్రాంతి కానుక

### డీఏను 3.64 శాతం పెంచుతూ ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్, జనవరి 12 :** సంక్రాంతి వేళ ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ సర్కార్ శుభవార్త చెప్పింది. డీఏను 3.64 శాతం పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. పెరిగిన డీఏ 2024 జులై 1 నుంచి వర్తించనుంది. జనవరి నెల వేతనంతో పెరిగిన డీఏను ప్రభుత్వం ఫిబ్రవరి 1న చెల్లించనుంది. 2023 జులై 1 నుంచి గతేడాది డిసెంబర్ 31 వరకు ఉన్న డీఏ బకాయిలను జీపీఎఫ్ ఖాతాలో జమ చేయనుంది. సోమవారం సాయంత్రం అందుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం జారీ చేసింది. 2023, జులై 1వ తేదీ నుంచి ఈ డీఏ అమలు చేయాలని జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. 2026 జనవరి మాసంలో తీసుకునే జీతంతో కలిపి ఈ డీఏ చెల్లించనున్నట్లు ఆ ఉత్తర్వుల్లో వివరించింది. జిల్లా పరిషత్, మున్సిపాలిటీ ఉద్యోగులకు సైతం ఈ డీఏను వర్తింప చేయనున్నారు. యూనివర్సిటీ టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్‌కు కూడా ఈ డీఏ కింద నిధులు చెల్లించను న్నారు. 30.03 శాతం నుంచి 33.67 శాతానికి ఈ డీఏను ప్రభుత్వం సవరించిన విషయం విదితమే.



# కోనసీమలో సంక్రాంతి సంబరాలు

### రసవత్తరంగా పడవ పోటీలు

**కోనసీమ, జనవరి 12 :** సంక్రాంతి సంబరాల్లో భాగంగా.. కోనసీమ జిల్లాలో పడవ పోటీలు రసవత్తరంగా జరుగుతున్నాయి. సోమవారం అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆత్రేయపురం కాలవరేవు తాడిపూడి వంతెన వద్ద ఆత్రేయపురం ఉత్సవం పేరుతో రెండవ రోజు పడవ పోటీలు ప్రారంభమయ్యాయి. సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ సంక్రాంతి సంబరాలలో భాగంగా ఈరోజు ప్రారంభమైన పడవ పోటీలను ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ఆర్డీవో పి. శ్రీకర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ పోటీల్లో ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాలతో పాటు కేరళ, తమిళనాడు, ఒరిస్సా రాష్ట్రాలకు చెందిన 22 జట్లు పాల్గొన్నాయి. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జరిగే ఈ బోటు ఫెస్టివల్ ను చూసేందుకు ఇతర రాష్ట్రాల నుండే కాకుండా ఇతర దేశాల నుండి కూడా చూసేందుకు తరలివచ్చారు. ఇకపోతే గుంటూరు నగరంలో వైకాపా జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు ఆధ్వర్యంలో ఆదివారం సంక్రాంతి పోటీలు నిర్వహించారు. మాజీ మంత్రి రోజా పాల్గొన్నారు. మహిళల ముగ్గుల పోటీల్లో మొదటి విజేతకు రూ.లక్ష, రెండో విజేతకు రూ.50 వేల చొప్పున బహుమతులు అందించారు. అనంతరం కోడిపందేలు నిర్వహించగా.. రాంబాబు, రోజా కోడి పుంజులను బరిలోకి వదిలారు. తాను ఏటా సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నానని, గతంలో సత్తెనపల్లిలోనూ ఈ పోటీలు జరిగినట్లు అంబటి రాంబాబు తెలిపారు. రాష్ట్రంలో రాంబాబు అంటే సంక్రాంతి.. సంక్రాంతి అంటే రాంబాబు అంటూ అంబటికి రోజా కితాబిచ్చారు.

## కేటీఆర్‌కు ఘన స్వాగతం

### గులాబీమయం అయిన పాలమూరు జిల్లా



**మహబూబ్‌నగర్, జనవరి 12 :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటనతో మహబూబ్ నగర్ గులాబీ వనంలా మారింది. బీఆర్ఎస్ శ్రేణులు భారీ బైక్ ర్యాలీతో ఆయనకు ఘన స్వాగతం పలికాయి. కేసీఆర్ జిందాబాద్, కేటీఆర్ జిందాబాద్ నినాదాలతో పాలమూరు మారుమోగింది. షాద్‌నగర్‌లో పార్టీ శ్రేణుల నుంచి ఘన స్వాగతం స్వీకరించిన కేటీఆర్.. పార్టీ కార్యకర్తలకు అభివాదం చేస్తూ ర్యాలీగా ముందుకు కదిలారు.అనంతరం మహబూబ్ నగర్ గ్రౌండ్‌లో పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన బహిరంగ సభావేదిక వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఇటీవల మహబూబ్‌నగర్ జిల్లాలో పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్లను సన్మానించారు. కాంగ్రెస్ అణివేతను ఎదుర్కొని పోరాడి ఎన్నికల్లో గెలిచినందుకు వారికి అభినందనలు తెలియజేశారు. జిల్లాలోని జడ్చర్ల నియోజకవర్గంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు, మాజీ మంత్రి లక్ష్మారెడ్డికి బీఆర్ఎస్ శ్రేణులు, ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా కేటీఆర్‌పై అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా బాలానగర్ మండలం పెద్దాయిపల్లి చౌరస్తాలో కేటీఆర్ బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. జడ్చర్ల గులాబీ దండు చూపించిన ప్రేమకు కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. కార్యకర్తలకు అభివాదం చేసుకుంటూ కేటీఆర్ , మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ముందుకు సాగారు. హైద్రాబాద్ బెంగళూరు జాతీయ రహదారి పొడవునా జడ్చర్ల నియోజకవర్గ కార్యకర్తల ఉత్సాహాన్ని కేటీఆర్ ప్రత్యేకంగా అభినందించారు.

## మిగులు జలాలు వాడుకుంటే తెలంగాణకు నష్టం లేదు

### మంత్రి నిమ్మల రామానాయుడు

**అమరావతి, జనవరి 12 :** తెలుగు రాష్ట్రాలు సోదరభావంతో అభివృద్ధి చెందాలన్నది ఏపీ సీఎం చంద్రబాబు ఆకాంక్ష అని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పోలవరం - నల్లమల సాగర్‌కు ఎలాంటి అభ్యంతరాలు చెప్పొద్దని తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ ఏడాది కూడా 4,600 టీఎంసీల నీరు సముద్రంలో కలిసిందని గుర్తు చేశారు. పోలవరం దగ్గర వరదనీరు వాడుకోకుంటే నీళ్లన్నీ సముద్రం పాలవుతాయని అన్నారు. పోలవరం - నల్లమల సాగర్ వల్ల తెలంగాణకు కూడా ఉపయోగం ఉంది. ఏపీకి సరిపోగా నీరు మిగిలితే తెలంగాణ కూడా వాడుకోవచ్చు. అందుకే, పోలవరం - నల్లమల సాగర్ వల్ల తెలంగాణకూ నష్టం లేదని చెబుతూనే ఉన్నాం. సముద్రంలో కలిసే 3 వేల టీఎంసీల్లో 200 టీఎంసీలు వాడుకుంటామన్నాం. గత 50 ఏళ్లలో గోదావరి నుంచి 1.53 లక్షల టీఎంసీలు సముద్రంలో కలిశాయని నిమ్మల వెల్లడించారు. పోలవరం ? నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టు పై రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో ఓ ట్విస్ట్ వచ్చి చేరింది.. సాంకేతిక కారణాల దృష్ట్యా తన పిటిషన్‌ను ఉపసంహరించు కున్నట్టు పేర్కొంది తెలంగాణ ప్రభుత్వం.. దీనిపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ సూర్యకాంత్ అధికారికంగా ప్రకటిం చారు.. అయితే, పోలవరం- నల్లమల సాగర్ లింక్ ప్రా జెక్టుపై తెలంగాణ అభ్యంతరాలను సుప్రీంకోర్టు డిస్పోజ్ చేయడంపై స్పందించిన మంత్రి నిమ్మల రామానాయుడు.. కీలక వ్యాఖ్యలు చేశారు.



## కేంద్ర ప్రభుత్వ చట్టాలపై జీపు జాతార

**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** నేలకొండపల్లి మండల కేంద్రంతో పాటు ముఠాపురం, చెన్నారం, అనాసాగరం గ్రామాల్లో సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రవ్యాప్త 'జీపు జాతార' ఉత్సాహంగా కొనసాగింది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక, రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. నేలకొండపల్లిలో జరిగిన సభలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మ విష్ణు పాల్గొని ప్రసంగిస్తూ, కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని దినాన్ని రద్దు చేసి, 12 గంటల పని విధానాన్ని అమలు చేసేలా 29 చట్టాలను మార్చి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడాన్ని తీవ్రంగా విమర్శించారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చి కూలీలను మోసం చేసేలా చట్టాలు చేస్తున్నారని, వ్యవసాయ రంగాన్ని దివాళా తీయించే విద్యుత్ సవరణ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయవద్దని, కేంద్రం అనుసరిస్తున్న ఈ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ గ్రామ గ్రామాన ప్రజలను చైతన్యపరుస్తున్నామని తెలిపారు. ఈ నెల 19న ఖమ్మంలో జరగనున్న భారీ సభకు కార్మికులు, రైతులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ జాతాలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మండల ప్రసాద్, రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, సీఐటీయూ నాయకులు ఎస్కే బషీరుద్దీన్, పగిడికత్తుల నాగేశ్వరరావు ప్రసంగించగా, మండల నాయకులు మల్లేశ్వరరావు, దుగ్గి నరసింహారావు, అనాసాగరం సర్పంచ్ బొడ్డు రాంబాబు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రత్యేక పూజలు నిర్వహించిన అమ్మగూడెం సర్పంచ్ లక్ష్మీ శేఖర్ దంపతులు

**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** నేలకొండపల్లి మండల పరిధిలోని అమ్మ గూడెం గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో సోమవారం గ్రామ సర్పంచ్ దంపతులు పొట్ట లక్ష్మి శేఖర్, ఉప సర్పంచ్ వాసంశెట్టి వేణు వసంత దంపతులు ఉదయం గణపతి పూజ హెూమం నిర్వహించి అనంతరం సీతారాముల కళ్యాణం పట్టాభిషేకం నవగ్రహ పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముగిసిన పంచాయతీ ఎన్నికల్లో విజయం వరించాలని మొక్కులు మొక్కుకున్నట్లు సర్పంచి దంపతులు తెలిపారు. ఆ మేరకు ప్రత్యేక పూజలు రాఘవయ్య శాస్త్రి ఆధ్వర్యంలో నిర్వహించి భక్తులు గ్రామస్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యులు అడపాల వెంకటేశ్వర్లు అడపాల వెంకన్న లక్ష్మి నరసయ్య సత్యనారాయణ గ్రామ పెద్దలు వి సత్యనారాయణ శంకర్ రవి వెంకటరమణ సుంకర శ్రీను బ్రదర్స్ తదితరులు తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఘనంగా స్వామి వివేకానంద జయంతి

**రామారెడ్డి, రాజముద్ర న్యూస్ :** రామారెడ్డి మండలం పోసానిపేట గ్రామంలో సోమవారం రోజున స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ప్రీమియం 3ను గ్రామ సర్పంచ్ సుద్దాల లింగం ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంధ్ర అంజయ్య, వి డి సి అధ్యక్షులు, మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్స్, గ్రామ పెద్దలు, ప్రీమియం లీగ్ ఆర్గనైజర్స్ అండ్ టీం లీడర్స్ ప్లేయర్స్ అందరూ పాల్గొన్నారు.



## జగద్గిరిగుట్ట దేవమ్మ బస్తీ లో వివేకానంద జయంతి

**కుత్బుల్లాపూర్, రాజముద్ర న్యూస్:** జగద్గిరిగుట్ట దేవమ్మ బస్తీ లో వివేకానంద జయంతి 163 వ జయంతి సందర్భంగా జగద్గిరిగుట్ట పరిధిలోని శ్రీ స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన, జాతీయ యాదవ్ హక్కుల పోరాట సమితి కుత్బుల్లాపూర్ యూత్ ప్రధాన కార్యదర్శి ముత్యాల యాదగిరి ప్రజలందరికీ జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక ఆదర్శాలతో మాతృదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన "వివేకానందుడి" స్ఫూర్తి తో నేటి యువత నడయాడలని ఆకాంక్ష లతో భారతీయులందరికి ప్రపంచ "యువజన దినోత్సవ" శుభాకాంక్షలు తెలియచేసారు. మందలో ఒకరిగా ఉండకు...వందలో ఒకరిగా ఉ ండటానికి ప్రయత్నించు... లేవండి..మేల్కోండి.. గమ్యం చేరేవరకు విశ్రమించకండి అంటూ.. ఇలా ఒకటేంటి ఎన్నో ప్రసంగాలతో.. మరెన్నో సందేశాలతో యువతను ఆకట్టుకున్న యోగి వివేకానంద అని. భారతదేశ ఖ్యాతిని, మన దేశ సంప్రదాయాలను ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన ఏకైక వ్యక్తి స్వామి వివేకానంద అని భారతదేశంలోనూ, పాశ్చాత్య దేశాలలోనూ తన గురువు రామకృష్ణ పరమహంస పేరు మీదుగా రామకృష్ణ మిషన్, రామకృష్ణ మఠాలను స్థాపించి ఎందరో విద్యావంతులను సమాజసేవకు అంకితం చేశారని తెలియచేసారు. కార్యక్రమం లో రుద్ర, అశోక్, కార్తీక్ యాదవ్, శ్రీనివాస్, రాంపల్లి మహేందర్, శ్యాం, సంతోష్ పాలుగోన్నారు.

# సంక్రాంతి సంస్కృతి.. మహిళల సృజనాత్మకతకు అద్దం

- వీక్షకులను మంత్రముగ్ధులను చేసిన రంగోలి పోటీలు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- ఏదులాపురం, సాయి ప్రభాత్ నగర్‌లో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు
- 840 మంది మహిళలు పాల్గొనడంతో పండుగ కళ వెల్లివిరిసింది
- విజేతలకు బహుమతులు అందించిన మంత్రి, ఖమ్మం ఎంపీ



**ఖమ్మం, జనవరి 12:** సంక్రాంతి పండుగ సంస్కృతికి, మహిళల సృజనాత్మకతకు అద్దం పడేలా నిర్వహించిన ముగ్గుల పోటీలు వీక్షకులను మంత్రముగ్ధులను చేశాయని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులే టి శ్రీనివాస రెడ్డి అన్నారు. పండుగ ఆనందాన్ని ప్రజల తో పంచుకునే విధంగా ప్రభుత్వం ప్రజా కార్యక్రమాల కు ప్రాధాన్యం ఇస్తోందని ఆయన స్పష్టం చేశారు. సోమవారం ఖమ్మం రూరల్ నూతన మున్సిపాలిటీ ఏదులాపురం,సాయి ప్రభాత్ నగర్‌లో నిర్వహించిన సంక్రాంతి రంగోలి పోటీల కార్యక్రమంలో మంత్రి సతీసమేతంగా పాల్గొని, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డితో కలిసి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.

### ప్రజల చిరునవ్వే మా పాలనకు అసలైన విజయం

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ ప్రజల జీవితాల్లో సిరి సంపదలు, అష్ట ఐశ్వర్యాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ముగ్గుల పోటీల్లో 840 మంది మహిళలు పాల్గొనడం పండుగ ఉత్సాహానికి నిదర్శనమని, ప్రతి ముగ్గు ఒకదానికొకటి మించి కళాత్మకంగా ఉందని మంత్రి ప్రశంసించారు.

### సామాజిక సందేశాలతో ముగ్గులు

రోడ్డు భద్రత, ఆడపిల్లల రక్షణ, రైతు సంక్షేమం వంటి ప్రభుత్వ ప్రాధాన్య అంశాలను ప్రతిబింబించేలా మహిళలు వేసిన ముగ్గులు ప్రజలను ఆలోచింపజేశా యని మంత్రి తెలిపారు. సంక్రాంతి పండుగ అంటే మహిళలకు ప్రత్యేకమైన ఆనందం, గౌరవం ఉందని పేర్కొన్నారు. ముగ్గుల పోటీల్లో న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన వారికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఎలాంటి పక్షపాతం లేకుండా, నిస్వార్థంగా విజేతలను ఎంపిక చేయడం జరిగిందని స్పష్టం చేశారు.

### ఎంపీ రఘురాం రెడ్డి వ్యాఖ్యలు

ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. సేవ్ ది గర్ల్ చైల్డ్, మద్యం సేవించి వాహనాలు నడపకూడదు, రోడ్డు భద్రత నియమాలు పాటించాలి, దేశ సైన్యం గొప్పతనం వంటి విభిన్న అంశాలతో మహిళలు వేసిన ముగ్గులు అత్యంత ప్రశంసనీయం అన్నారు. సామాజిక చైతన్యానికి ఇవి ప్రతీకలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఏదులాపురం మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి, తహసీల్దార్ రాంప్రసాద్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధు లు, మహిళలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి



**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి ప్రజల అర్జీలను స్వీకరించారు. ఖమ్మం సారథి నగర్ కు చెందిన ఎస్.కే. అతిర్ 48వ డివిజన్ పరిధిలో తమ ఇంటి ప్రక్కన అనధికారీకంగా కారం, పిండీ మిల్లు నడుపుతున్నారని, దీనివల్ల తమ ఇంట్లో కుటుంబ సభ్యులకు అనారోగ్య సమస్యలు వస్తున్నాయని, కాలనీ యందు ఉన్న ఈ మిల్లును మార్చాలని దరఖాస్తు చేసుకోగా, ఈఈ పీసీబీకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. వైరా పట్టణం శాంతినగర్ కు చెందిన కే. వేంకటేశ్వర్లు తనకు 69 సంవత్సరాల వయస్సు ఉందని, వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. సత్తుపల్లి మండలం రుద్రాక్షపల్లి గ్రామానికి చెందిన కే. రమేష్ సిద్ధారం గ్రామానికి సంబంధించిన రేషన్ షాప్ డీలర్ పోస్ట్ ఖాళీగా ఉన్నట్టు తెలిసిందని, తనకు అర్హత ఉన్నందున ఆ పోస్ట్ మంజూరు చేయాల్సిందిగా కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కల్లూరు సబ్ కలెక్టర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. మధిర మండలం చిలుకూరి గ్రామ నివాసులు గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్టు షాపును రద్దు చేయాలని దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

## నిమ్మల రామకృష్ణగౌడ్ జన్మదిన సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు, ముగ్గుల పోటీలు



**శేరిలింగంపల్లి, రాజముద్ర న్యూస్:** హాఫీజ్ పేట్ డివిజన్ కి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నిమ్మల రామకృష్ణ గౌడ్ జన్మదినము ను పురస్కరించుకొని హఫీజ్ పేట్ పారిశుధ్య కార్మికులకి చీరల పంపిణీ, సుమారు 500 మందికి అన్నదాన కార్యక్రమం లను నిర్వహించారు. అనంతరం నిమ్మల అరుణ, శాంతి రామకృష్ణ గౌడ్ ల అద్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకి ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. పోటీ లో గెలిచిన విజేతలకి మొదటి బహుమతి గా మిక్సర్ గ్రైండర్ ను పుష్ప, రెండవ బహుమతి గా ప్రేజర్ కుక్కర్ ను సురేఖ, మూడవ బహుమతి మినీ ప్రేజర్ కుక్కర్ ను వాణి లకి అందజేశారు. పోటీలో పాల్గొన్న మహిళలకి చీరలు పంపిణీ చేయడం జరిగింది. ముగ్గుల పోటీలలో పాల్గొన్న చిన్నారులకి టిఫిన్ బాక్స్ లను బహుమతులు గా అందించారు. అనంతరం నిమ్మల రామకృష్ణగౌడ్ చే కేక్ కట్ చేయించి శాలువాలతో సత్కరించి మిత్రులు, శ్రేయోభిలాషులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నిమ్మల వేణు గోపాల్ పటేల్, అరుణ, శాంతి రామకృష్ణ గౌడ్, మేరాజ్, రాజు, నదీం, విఠల్, విజయ్, సోమేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.





## తెలంగాణ డయాగ్నోస్టిక్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

### క్యాలెండర్‌ను ఆవిష్కరించిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజానర్సింహా

**మేడిపల్లి, రాజముద్ర న్యూస్:** రోగికి వ్యాది నిర్ధారణ చేసేది ల్యాబ్ టెక్నీషియన్ లే కాబట్టి ఖచ్చితమైన రిజల్ట్స్ ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజానర్సింహా అన్నారు. ఈ సందర్భంగా సోమవారం మినిస్టర్స్ క్వార్టర్స్ లో తెలంగాణ డయాగ్నోస్టిక్ అసోసియేషన్ 2026 నూతన క్యాలెండరు ను ఆవిష్కరించారు. రాష్ట్ర టీ డి ఎ అధ్యక్షులు మట్టిపల్లి రమేష్ అసోసియేషన్ నుండి చేస్తున్న కార్యక్రమాలు మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేరెళ్ల హనుమంతు, తిరుపతి, పృథ్వీ నాయక్, సత్యం, క్రాంతి కుమార్, ఆంజనేయులు, శ్రీనివాసు, నర్సింలు, రమేష్, రాజలింగం, వివిధ జిల్లాల టి డి ఏ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలి

### బిజెపి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్

**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** ఇనుప కండరాలు,ఉక్కు నరాలు,వజ్ర సంకల్పం ఉన్న యువత దేశానికి అవసరమని తన బోధనలతో యువతలో స్ఫూర్తిని నింపిన మహెూన్నత వ్యక్తి స్వామి వివేకానంద అని బిజెపి నేలకొండపల్లి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ అన్నారు. మండలంలోని చెరువుమాధారం గ్రామంలో సోమవారం స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల లు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ ధైర్యం,ఆత్మవిశ్వాసంతో సాదించలేనిధి ఏమి లేదని యువతలో శక్తిని,ఆత్మస్థైర్యాన్ని నింపి దేశ భవిష్యత్తుని మార్చే శక్తి యువతకే ఉందని చాటి చెప్పి చైతన్య పరచిన స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద అని కొనియాడారు. నేటి యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకుని ఆయన మార్గంలో పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు,ప్రచార కార్యదర్శి సూరేపల్లి జ్ఞానరత్నం,నాయకులు గెల్లా చక్రపాణి,సయ్యద్ మోహినుద్దీన్,కొండా హర్షవర్ధన్,గెల్లా నాగసాయి,జెల్లా సురేష్,కొదమగండ్ల స్వామి దాస్,కందరబోయిన గోపి,తదితరులు పాల్గొన్నారు.

# వందేభారత్ స్లీపర్ ఛార్జీలు ఖరారు

**ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న వందేభారత్ స్లీపర్ రైలు పట్టాలెక్కేందుకు సిద్ధమైంది. అత్యాధునిక సదుపాయాలతో, దూర ప్రాంత ప్రయాణాలకు అనువుగా ఉండే ఈ రైలు కోల్‌కతా- గువాహటి మధ్య త్వరలో పరుగులు పెట్టనుంది. ఈ నేపథ్యంలో వందే భారత్ స్లీపర్ రైలుకు సంబంధించిన ఛార్జీల వివరాలు, బుకింగ్ రూల్స్‌ను రైల్వే శాఖ నోటిఫై చేసింది. ఆ వివరాలు ఇవీ..**



**న్యూఢిల్లీ :** ఈ రైలులో కనీస ఛార్జి రూ.960 నుంచి ప్రారంభమవుతుంది. 400 కిలోమీటర్ల ప్రయాణానికి 3ఏసీ ప్రయాణానికి ఈ ఛార్జీ వర్తిస్తుంది. అంటే ప్రయాణికుడు అంతకంటే తక్కువ దూరానికే టికెట్ బుక్ చేసుకున్నా ఈ ఛార్జీ చెల్లించాల్సి ఉంటుందన్నమాట. గరిష్ఠంగా 3,500 కిలోమీటర్లకు 1ఏసీ ఛార్జీ రూ.13,300గా నిర్ణయించారు. కిలోమీటర్ వారీగా చూసినప్పుడు (కనీస టికెట్ ధర).. 3 ఏసీకి కిలోమీటరుకు రూ.2.4; 2 ఏసీకి కిలోమీటరుకు రూ.3.1; 1 ఏసీకి కిలోమీటరుకు రూ.3.8 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. దూరాన్ని బట్టి టికెట్ ధరలు పెరుగుతాయి. వందేభారత్ స్లీపర్ రైలులో టికెట్ కన్ఫామ్ అయిన వారికే ప్రయాణానికి అనుమతిస్తారు. అలాగే, ఆర్ఏసీకి ఇందులో చోటులేదు. అంటే వెయిటింగ్ లిస్ట్, పాక్షికంగా కన్ఫామ్ అయిన ప్రయాణికులను ఈ రైలులో ప్రయాణానికి అనుమతించరు. అడ్వాన్స్ రిజర్వేషన్ పీరియడ్ నుంచే (60 రోజుల ముందు నుంచి) అన్ని బెర్తులూ అందుబాటులో ఉంటాయి. ఇందులో మహిళలు, దివ్యాంగులు, సీనియర్ సిటిజన్ కోటా ఉంటుంది. ఇతర కోటాలకు చోటు లేదు. డిజిటల్ రూపంలోనే టికెట్లు తీసుకోవాల్సి ఉంటుంది. తద్వారా టికెట్లను క్యాన్సిల్ చేసినప్పుడు 24 గంటల్లో రిఫండ్ చేస్తారు. 45 ఏళ్లు పైబడిన మహిళలకు, 60 ఏళ్లు పైబడిన పురుషులకు సీట్ల అందుబాటును బట్టి లోయర్ బెర్తులను సిస్టమ్ ఆటోమేటిక్‌గా కేటాయిస్తుంది.

### ఫీచర్లు ఇవే..

పూర్తి ఎయిర్ కండీషన్‌తో కూడిన 3 ఏసీ, 2 ఏసీ, 1 ఏసీ బోగీలు
టాప్ స్పీడ్ గంటకు 180 కిలోమీటర్లు. ట్రాక్‌ల సామర్థ్యం ఆధారంగా గంటకు 130 కిలోమీటర్ల వేగంతో నడిపే అవకాశం
ఆటోమేటిక్ స్లయిడింగ్ డోర్స్
అధునాతన టాయిలెట్లు, రీడింగ్ లైట్స్, ఛార్జింగ్ పాయింట్లు
సీసీ టీవీ కెమెరాలు, ప్రమాదాల నివారణ వ్యవస్థలు

## పరిస్థితులు పూర్తిగా కంట్రోల్‌లోనే ఉన్నాయి : ఇరాన్ మంత్రి



**ఇరాన్ :** నిరసనకారుల ఆందోళనతో ఇరాన్ అట్టుడుకుతున్న నేపథ్యంలో.. ఆ దేశ విదేశాంగ మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. రాజధాని టెహ్రాన్‌లో విదేశీ దౌత్యవేత్తల సమావేశంలో మాట్లాడుతూ.. తమ దేశంలో పరిస్థితులు పూర్తిగా అదుపులోకి వచ్చాయని మంత్రి అబ్బాస్ అరాఘ్చి ప్రకటించారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌పై ఆరోపణలు గుప్పించారు. ఆందోళనకారుల నిరసనలతో తమ దేశ విషయాల్లో జోక్యం చేసుకోవడానికి ట్రంప్‌నకు ఓ సాకు దొరికిందని ఆరోపించారు. ఆర్థిక సంక్షోభంలో ఇరాన్ కూరుకుపోవడంతో.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనకారులు ఆందోళనలకు దిగుతున్నారు. భద్రతాదళాలు వారిపై దాడులు చేయడంతో 500 మందికి పైగా మృతిచెందిన విషయం తెలిసిందే.



## భారత్ తర్వాతే ఎవరైనా..

- మిత్రులన్నాక విభేదాలు సహజమే
- అమెరికా రాయబారి కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ :** అమెరికాకు భారత్ అత్యంత కీలక భాగస్వామి అని యూఎస్ రాయబారి సెర్గియో గోర్ అన్నారు. భారత్‌కు అమెరికా రాయబారిగా సోమవారం ఆయన అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా గోర్ మాట్లాడుతూ.. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక, వాణిజ్య బంధాన్ని మరో స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్రమోదీ మధ్య స్నేహ బంధం నిజమైందేనన్నారు. “భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద దేశం. మా రెండు దేశాల సత్సంబంధాలకు వాణిజ్యం అనేది చాలా కీలకం. వీలైనంత త్వరగా వాణిజ్య ఒప్పందం చేసుకునేందుకు రెండు దేశాల ప్రతినిధులు నిరంతరం సంప్రదింపులు జరుపుతూనే ఉన్నారు. భద్రత, సాంకేతికత, ఆరోగ్యం, ఇంధనం వంటి రంగాల్లోనూ రెండు దేశాల మధ్య పరస్పర సహకారం కొనసాగుతుంది. మాకు భారత్ తర్వాతే ఎవరైనా” అని సెర్గియో గోర్ తెలిపారు. ట్రేడ్ డీల్‌కు సంబంధించిన జనవరి 13న భారత్-అమెరికా ప్రతినిధులు మరోసారి సమావేశం కానున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ట్రంప్-మోదీ స్నేహబంధం గురించి మాట్లాడుతూ.. “నిజమైన స్నేహితుల మధ్య విభేదాలు సహజమే. వాటిని పరిష్కరించుకుని ముందుకుసాగేందుకే వారు ప్రయత్నిస్తారు” అని అన్నారు. వచ్చే ఏడాది లేదా రెండేళ్లలో ట్రంప్ భారత పర్యటనకు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఇక, సిలికాన్ సరఫరా కోసం అగ్రరాజ్యం నేతృత్వంలో ఏర్పాటైన ‘ప్యాక్స్ సిలికా’ కూటమిలోకి భారత్‌ను ఆహ్వానిస్తున్నట్లు అమెరికా రాయబారి వెల్లడించారు.



## అమెరికా నిర్బంధంలో భారతీయ నేవీ అధికారి

**న్యూఢిల్లీ :** రష్యా జెండాతో వెళ్తున్న వెనెజువెలా ‘మ్యారినెరా’ నౌకతో పాటు మరో నౌకను అమెరికా సీజ్ చేసిన విషయం తెలిసిందే. మ్యారినెరా పేరుతో ఉన్న నౌక సిబ్బందిలో ముగ్గురు భారతీయులు ఉన్నట్లు రష్యా మీడియా ఇప్పటికే వెల్లడించింది. వారు హిమాచల్ ప్రదేశ్, కేరళ, గోవాకు చెందినవారు కాగా.. హిమాచల్‌ప్రదేశ్‌లోని పాలంపూర్‌కు చెందిన రక్షిత్ చౌహాన్ మర్చంట్ నేవీ ఆఫీసర్. వచ్చే నెల ఆయన వివాహం జరగాల్సి ఉంది. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. చౌహాన్‌ను రష్యా సంస్థ తొలిసారి సముద్రంపై విధులకు పంపింది. అది కూడా వెనెజువెలాకు. జనవరి ఏడున చివరిసారి చౌహాన్‌తో మాట్లాడామని ఆయన కుటుంబం వెల్లడించింది. ఆ తర్వాత కొన్ని గంటలకే అమెరికా దళాలు నౌకను సీజ్ చేశాయి. “మా కుమారుడు సురక్షితంగా తిరిగి వచ్చేలా చూడండి” అని రక్షిత్ తల్లి రీతాదేవి ప్రధాని మోదీని అభ్యర్థించారు. ఫిబ్రవరి 19న తన కొడుకు వివాహాన్ని నిశ్చయించామని చెప్పారు. “రక్షిత్ 2025లో రష్యా సంస్థలో మర్చంట్ నేవీ ఆఫీసర్‌గా చేరాడు. కొన్నిరోజుల క్రితం చివరిసారి మాట్లాడినప్పుడు అంతా బాగానే ఉందన్నాడు. వెనెజువెలాలో అమెరికా మిలిటరీ చర్య కారణంగా వెంటనే ఆ దేశం నుంచి తిరిగిరావాలని రష్యా సంస్థ సూచించినట్లు చెప్పాడు. ఇంతలో తమ కుమారుడు ఉన్న షిప్ సీజ్ అయిందని జనవరి 10న మాకు తెలిసింది” అని చౌహాన్ తండ్రి వెల్లడించారు. ఈ పరిణామాలపై ఇప్పటికే విదేశాంగ శాఖ స్పందించింది. అందులో ఉన్న భారతీయుల వివరాలను నిర్ధరిస్తున్నట్లు చెప్పారు. నౌకలో మొత్తం 28 మంది సిబ్బంది ఉండగా.. వారిలో ఉక్రెయిన్, జార్జియా, రష్యన్ పౌరులు ఉన్నట్లు సమాచారం.

## అమెరికా చేతిలో దెబ్బలు తిని.. ఇరాన్‌కు విసుగు

### ట్రంప్ కీలక వ్యాఖ్యలు



**యూఎస్ :** ఇరాన్‌పై సైనిక చర్యకు అమెరికా సన్నాహాలు చేస్తున్నట్లు వార్తలు వస్తోన్న వేళ.. అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా బెదిరింపులతో ఇరాన్ దిగొచ్చిందని, చర్చల కోసం ఆ దేశ నాయకులు తనకు ఫోన్ చేశారని అన్నారు. అమెరికా చేతిలో దెబ్బలు తినడం వారికి విసుగు తెప్పించి ఉంటుందంటూ టెహ్రాన్‌పై ఎద్దేవా చేశారు. త్వరలోనే ఇరాన్ నాయకత్వంతో సమావేశమయ్యే అవకాశం ఉందని తెలిపారు. “ఇరాన్ నాయకులు నిన్న నాకు ఫోన్ చేశారు. మాతో వారు చర్చలు జరపాలనుకుంటున్నారు. ఆ దేశం తన పరిమితులు దాటినట్లుగా కన్పిస్తోంది. అక్కడి నాయకులు కేవలం హింస ద్వారానే దేశాన్ని పరిపాలిస్తున్నారు. అయితే ఆ దేశ పరిస్థితిని మా సైన్యం నిశితంగా గమనిస్తోంది. సమస్య పరిష్కారం కోసం బలమైన ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తున్నాం. ఇరాన్ నాయకులతో సమావేశానికి ముందే మేం చర్యలు తీసుకోవాల్సి రావొచ్చు కూడా. అయితే, వారితో ఒక సమావేశం మాత్రం జరుగుతుంది” అని ట్రంప్ వెల్లడించారు. ఈసందర్భంగా ఇరాన్‌లో ఇంటర్నెట్ సేవల నిలిపివేత పైనా అమెరికా అధ్యక్షుడు స్పందించారు. దీనిపై తాను స్పేస్‌ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్‌తో మాట్లాడాలనుకుంటున్నట్లు వెల్లడించారు. శాటిలైట్ సేవల ద్వారా ఇరాన్‌లో ఇంటర్నెట్ సేవలను పునరుద్ధరించే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

### 544కు చేరిన మృతులు

మరోవైపు, ఇరాన్‌లో ఆందోళనకారుల అణచివేత కొనసాగుతూనే ఉంది. నిరసనకారులు, సైన్యం మధ్య జరిగిన ఘర్షణల్లో మృతుల సంఖ్య 544కు పెరిగింది. వీరిలో 48 మంది భద్రతా సిబ్బంది ఉన్నారు. 10వేల మందికి పైగా ఆందోళనకారులను సైన్యం అరెస్టు చేసింది. ఇరాన్ ఘర్షణల నేపథ్యంలో కొంతమంది భారతీయులను అక్కడి సైన్యం అరెస్టు చేసినట్లు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరుగుతోంది. ఆరుగురు భారతీయులను అదుపులోకి తీసుకున్నట్లు పలు పోస్టులు వెలుగు చూశాయి. దీనిపై భారత్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయం స్పందించింది. అది తప్పుడు వార్త అని.. అలాంటి ప్రచారాన్ని నమ్మొద్దని స్పష్టం చేసింది.

### గ్రీన్‌లాండ్ విషయంలో అది సులభం..

ఇదిలాఉండగా.. గ్రీన్‌లాండ్ వ్యవహారం పైనా ట్రంప్ తాజాగా మరోసారి మాట్లాడారు. ఆ ద్వీపాన్ని అమెరికా తీసుకోకపోతే.. రష్యా లేదా చైనా స్వాధీనం చేసుకుంటాయన్నారు. గ్రీన్‌లాండ్‌ను ఆ దేశాలు వశం చేసుకోకుండా తాను అడ్డుకుంటానని అన్నారు. గ్రీన్‌లాండ్‌తో ఒప్పందానికి తాను ఇష్టపూర్వకంగా ఉన్నానని, అది సులభమని వ్యాఖ్యానించారు.

## వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షుడిని నేనే.. ట్రంప్ సంచలన పోస్ట్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. తనను తాను వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షుడిగా ప్రకటించుకున్నారు. ఈ మేరకు తన ట్రూత్ సోషల్ మీడియా ఖాతాలో ఓ స్క్రీన్‌షాట్‌ను పోస్ట్ చేశారు. వికీపీడియా పేజీని పోలినట్లుగా ఉన్న ఎడిటెడ్ ఫొటో అది. అందులో ట్రంప్ ఫొటో కింద.. ఈ ఏడాది జనవరి నుంచి వెనెజువెలాకు తాత్కాలిక అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్నట్లుగా ఉంది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా కట్టడి పేరుతో ఇటీవల వెనెజువెలాపై అమెరికా మెరుపుదాడులకు దిగిన సంగతి తెలిసిందే. రాజధాని కారకాస్‌పై విరుచుకుపడిన అగ్రరాజ్య బలగాలు.. ఆ దేశాధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్య సిలియా ఫ్లోర్స్‌ను నిర్బంధించి అమెరికాకు తరలించాయి. ఈ పరిణామాల అనంతరం వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలిగా వైస్ ప్రెసిడెంట్ డెల్సీ రోడ్రిగ్జ్ బాధ్యతలు చేపట్టారు. 90 రోజుల పాటు ఆమె అధికారంలో ఉంటారని వెనెజువెలా రక్షణమంత్రి వెల్లడించారు. ఈ క్రమంలోనే వెనెజువెలా పూర్తిస్థాయి అధ్యక్ష బాధ్యతలను ఎవరు చేపడతారన్న దానిపై సందిగ్ధం నెలకొంది. ఆ దేశ విపక్ష నేత, నోబెల్ పురస్కార గ్రహీత మచాడోను ఎన్నుకుంటారనే ప్రచారం జరిగినప్పటికీ.. ఆమెకు బాధ్యతలు ఇచ్చేందుకు ట్రంప్ విముఖత చూపించడం గమనార్హం. మచాడోకు ప్రజల్లో అంత మద్దతు లేదని అమెరికా అధ్యక్షుడు ఇటీవల అన్నారు. ఈ పరిణామాల వేళ తాజాగా తానే తాత్కాలిక అధ్యక్షుడినంటూ ట్రంప్ ప్రకటించుకోవడం చర్చనీయాంశంగా మారింది.



## సీబీఐ ముందుకు టీవీకే చీఫ్ విజయ్

**న్యూఢిల్లీ :** కరూర్ తొక్కిసలాట ఘటన దర్యాప్తులో భాగంగా తమిళగ వెట్రి కళగం(టీవీకే) అధ్యక్షుడు విజయ్ సోమవారం సీబీఐ విచారణకు హాజరయ్యారు. ఇందుకోసం ఉదయం ఆయన దేశ రాజధాని దిల్లీకి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో తమ నాయకుడికి భద్రత కల్పించాలని దిల్లీ పోలీసులను టీవీకే కోరింది. ఇదిలాఉంటే.. గతేడాది సెప్టెంబరు 27న కరూర్‌లో విజయ్ నిర్వహించిన ప్రచార సభలో తొక్కిసలాట జరిగి 41 మంది మృతి చెందారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీబీఐ ఈ కేసును దర్యాప్తు చేస్తోంది. ఘటన జరిగిన ప్రాంతాన్ని దర్యాప్తు సంస్థ అధికారులు పరిశీలించి పలు వివరాలు సేకరించారు. ఈ నేపథ్యంలో ఇటీవల విజయ్‌కు సీబీఐ సమన్లు ఇచ్చింది.

## బెంగళూరు టెకీ మృతి కేసులో ట్విస్ట్

**బెంగళూరు :** బెంగళూరు టెకీ మృతి కేసులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆమె (34) విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ కారణంగా ఊపిరాడక మృతి చెందిందని తొలుత వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఆమెను ఓ యువకుడు హత్య చేసినట్లు తాజాగా వెల్లడైంది. మంగళూరుకు చెందిన యువతి రామమూర్తినగర ఠాణా పరిధిలో తన స్నేహితునితో కలిసి నివసించేది. సెలవు ఉండడంతో స్నేహితుడు ఊరికి వెళ్లిన సమయంలో ఆమె ఒంటరిగా గదిలో ఉంది. అయితే ఆ ఇంట్లో మంటలు రావడంతో వాటిని ఆర్పేందుకు విఫలయత్నం చేస్తూ కింద పడిపోయిందని, పొగ చూసి చుట్టుపక్కలవారు తలుపు పగలగొట్టి లోపలికి వెళ్లేసరికే ఆమె మరణించి ఉందని వార్తలు వచ్చాయి. గతవారం జరిగిన ఈ ఘటనను అసహజ మరణంగా నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టగా తాజాగా కీలక విషయం వెల్లడైంది. 18 ఏళ్ల యువకుడు ఆమెపై లైంగిక దాడికి యత్నించగా.. ఆమె ప్రతిఘటించడంతో హత్యకు పాల్పడినట్లు గుర్తించారు. నిందితుడి పేరు కర్నాల్ కురై అని, మృతురాలి ఇంటి పక్కనే నివసిస్తున్నాడని తెలిపారు. నిందితుడు విచారణలో అంగీకరించిన విషయాలను పోలీసులు వెల్లడించారు. జనవరి 3న రాత్రి 9 గంటల సమయంలో కిటికీ నుంచి ఆ యువతి ఇంట్లోకి నిందితుడు ప్రవేశించాడని చెప్పారు. “ యువతిపై లైంగిక దాడికి యత్నించగా ఆమె ప్రతిఘటించడంతో ముఖాన్ని అదిమిపట్టడంతో స్పృహ కోల్పోయింది. ఈ దాడిలో ఆమెకు గాయాలయ్యాయి. తర్వాత అక్కడినుంచి పారిపోయేముందు ఆమె దుస్తులు, ఇతర వస్తువులను కాల్చివేశాడు. ఆమె ఫోన్ తీసుకొని అక్కడి నుంచి తప్పించుకున్నాడు” అని పేర్కొన్నారు. ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు.

## నింగిలోకి ‘అన్వేష’.. ఇస్రో ప్రయోగంలో అంతరాయం

**శ్రీహరికోట :** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చేపట్టిన పీఎస్ఎల్వీ-సీ62 రాకెట్ ప్రయోగంలో అంతరాయం ఏర్పడింది. దేశ రక్షణ రంగానికి అత్యంత కీలకమైన ‘ఈఓఎస్-ఎన్1’ లేదా ‘అన్వేష’ ఉపగ్రహాన్ని కక్ష్యలోకి మోసుకెళ్లిన ఈ రాకెట్‌లో సమస్య తలెత్తింది. ఈ విషయాన్ని ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ వెల్లడించారు. ఈ ప్రయోగం మొత్తం నాలుగు దశల్లో పూర్తి కావాల్సి ఉంది. అయితే, మూడో దశ వరకు సాఫీగానే సాగిందని, ఆ తర్వాత కొంత అంతరాయం ఏర్పడిందని తెలిపారు. మూడో దశ చివర్లో రాకెట్ నిర్దేశించిన మార్గంలో వెళ్లలేదని పేర్కొన్నారు. సమస్యకు గల కారణాలను విశ్లేషించి మరిన్ని వివరాలను ప్రకటిస్తామని చెప్పారు. శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి సోమవారం ఉదయం 10.18 గంటలకు పీఎస్ఎల్వీ-సీ62 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ‘ఈఓఎస్-ఎన్1’తో పాటు భారత్, యునైటెడ్ కింగ్‌డమ్, థయ్‌లాండ్, బ్రెజిల్, స్పెయిన్, నేపాల్ తదితర దేశాలకు చెందిన మరో 14 చిన్న ఉపగ్రహాలు కూడా మోసుకెళ్లింది. అయితే, వీటిని కక్ష్యలోకి ప్రవేశపెట్టే సమయంలో ఈ అంతరాయం ఏర్పడింది. 2026లో ఇస్రో చేపట్టిన తొలి ప్రయోగం ఇదే. న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్(ఎన్ఎస్ఐఎల్) చేపట్టిన 9వ పూర్తిస్థాయి వాణిజ్య మిషన్ ఇది. ఈ మిషన్‌లో ప్రధాన ఉపగ్రహం ఈఓఎస్-ఎన్1. రక్షణ, పరిశోధన, అభివృద్ధి సంస్థ కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ హైపర్ స్పెక్ట్రల్ ఇమేజింగ్ ఉపగ్రహం, సరిహద్దుల్లో నిఘాకు, వ్యవసాయం, విపత్తుల నిర్వహణకు ఉపయోగపడనుంది.




# ఔషధ కంపెనీలకు ఊరట

'కొన్ని చిన్న ఉల్లంఘనల' విషయంలో ఫార్మాస్యూటికల్ కంపెనీలు ఇకపై కోర్టులకు హాజరు కానవసరం లేదని తాజాగా సవరించిన మార్గదర్శకాలను ఉటంకిస్తూ విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. దీనికి బదులు వారు షరతులకు లోబడి నగదు జరిమానా చెల్లించవచ్చు. అలాగే స్వీయ దిద్దుబాటు చర్యలు తీసుకోవచ్చు. 1940 నాటి డ్రగ్స్ అండ్ కాస్మటిక్స్ చట్టంతో పాటు వివిధ చట్టాల్లోని చిన్న నేరాలను డీక్రిమినలైజ్ చేశారు. వ్యాపారాన్ని సులభతరం చేయడం లక్ష్యంగా పెట్టుకున్న జన్ విశ్వాస్ చట్టం కింద ప్రవేశపెట్టిన డ్రగ్స్ అండ్ కాస్మటిక్స్ (కాంపౌండింగ్ ఆఫ్ అఫెన్సెస్) 2025 ద్వారా మార్గదర్శకాల్లో మార్పులు తెచ్చారు. ఈ చట్టం దేశంలో మందులు, కాస్మటిక్స్, వైద్య పరికరాల భద్రత, సామర్థ్యం, నాణ్యతను నిర్ధారిస్తుంది. ఈ చట్టాన్ని సక్రమంగా పాటించకపోతే విచారణకు దారి తీయవచ్చు. అయితే న్యాయ వ్యవస్థపై ఎక్కువ భారం పడకుండా చిన్న, సాంకేతిక ఉల్లంఘనలను పరిష్కరించాల్సిన అవసరాన్ని గుర్తించి, నేరాలను సమ్మిళితం చేయడానికి సెక్షన్ 32బి ప్రవేశపెట్టారు. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ కింద పని చేస్తున్న సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (సీడీఎస్‌సీఓ) 'నేరాల సమ్మేళనం' అనే కొత్త ప్రక్రియను వివరిస్తూ, డ్రగ్స్ అండ్ కాస్మటిక్స్ (నేరాల సమ్మేళనం)



నిబంధనలు 2025ను రూపొందించింది. అయితే వీటిల్లో జరిమానా మొత్తం ఎంతనేది పేర్కొనలేదు. అలాగే నేరాలను కూడా వెల్లడించలేదు.






## యూటర్న్ తీసుకుని
# సూచీలు రయ్ రయ్..
### గంటలో స్టాక్ మార్కెట్‌లో మారిన సీన్

**ముంబయి:** అమెరికా టారిఫ్ భయాలు.. విదేశీ మదుపర్ల అమ్మకాలతో ఉదయం భారీ నష్టాల్లో మొదలైన సూచీలు.. అనూహ్యంగా యూటర్న్ తీసుకున్నాయి. దాదాపు 700 పాయింట్లకు పైగా నష్టపోయిన సెన్సెక్స్.. 25,500 దిగువకు వెళ్లిన నిఫ్టీ.. మళ్లీ లాభాల బాట పట్టాయి. అదీ కేవలం గంట వ్యవధిలోనే. అంతలా మార్కెట్‌ను ప్రభావితం చేశారు భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్. అంబాసిడర్‌గా సోమవారం బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలు మార్కెట్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. భారత్- అమెరికా కీలక భాగస్వాములని సెర్గియో వ్యాఖ్యానించారు. మిత్రులన్నాక అభిప్రాయ భేదాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జనవరి 13న ఇరు దేశాల మధ్య తదుపరి దశ వాణిజ్య చర్చలు ఉంటాయని చేసిన వ్యాఖ్యలు మార్కెట్‌కు బూస్ట్ ఇచ్చాయి. దీంతోపాటు సిలికాన్ సరఫరా కోసం అమెరికా నేతృత్వంలో వ్యూహాత్మకంగా ఏర్పాటైన ప్యాక్స్‌సిలికాన్ కూటమిలోకి భారత్‌ను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొనడం పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమైంది. దీంతో ఐదు రోజుల వరుస నష్టాల నుంచి మార్కెట్‌లు గట్టెక్కాయి. సెన్సెక్స్ కనిష్ఠాల నుంచి దాదాపు 1100 పాయింట్ల మేర రికవర్ అయ్యింది.

**సూచీల గమనం ఇలా..**

సెన్సెక్స్ ఉదయం 83,435.31 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,576.24) నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 82,861.07 వద్ద కనిష్ఠాన్ని తాకింది. సెర్గియో గోర్ ప్రకటన తర్వాత లాభాల బాట పట్టిన సూచీ.. ఇంట్రాడేలో 83,962.33 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 301.93 పాయింట్ల 83,878.17 వద్ద ముగిసింది. 25,473.40 వద్ద కనిష్ఠాన్ని తాకిన నిఫ్టీ.. ఇంట్రాడేలో 25,813.15 వద్ద గరిష్ఠానికి చేరుకుంది. చివరికి 106.95 పాయింట్ల లాభంతో 25,790.25 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 90.16గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా స్టీల్, ఏషియన్ పెయింట్స్, ట్రెంట్, ఎస్‌బీఐ, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, బీఈఎల్, ఎల్‌అండ్‌టీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు మాత్రమే నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 63.02 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు రికార్డు స్థాయిలో 4,589 డాలర్ల వద్ద కొనసాగుతోంది.




## కివీస్‌తో వన్డే సిరీస్ నుంచి
# వాషింగ్టన్ సుందర్ ఔట్..
### బదోనికి పిలుపు

భారత్, న్యూజిలాండ్ మధ్య జరుగుతున్న మూడు వన్డేల సిరీస్‌లో మిగిలిన మ్యాచ్‌లకు టీమ్‌ఇండియా ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ దూరమయ్యాడు. అతడి స్థానంలో దిల్లీ బ్యాటర్ ఆయుష్ బదోనిని జట్టులోకి తీసుకున్నారు. 26 ఏళ్ల బదోనికి భారత వన్డే జట్టులో చోటు దక్కడం ఇదే తొలిసారి. ఆదివారం వడోదరలో కివీస్‌తో జరిగిన తొలి వన్డేలో సుందర్ ఆడాడు. బౌలింగ్ చేస్తున్నప్పుడు పక్కటెముక వద్ద తీవ్రమైన నొప్పి రావడంతో ఇబ్బంది పడ్డాడు. బ్యాటింగ్ చేస్తున్నప్పుడు కూడా వికెట్ల మధ్య పరుగు తీసే క్రమంలో అసౌకర్యంగా కనిపించాడు. ఈ క్రమంలో అతడు సిరీస్‌లో మిగిలిన రెండు మ్యాచ్‌లకు దూరమయ్యాడు. గాయం తీవ్రతను తెలుసుకోవడానికి సుందర్‌కు త్వరలో స్కానింగ్ చేయనున్నారు. రిపోర్ట్‌లు వచ్చిన తర్వాత వైద్యుల సలహా మేరకు కివీస్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో ఆడించడంపై నిర్ణయం తీసుకుంటారు. బదోని లిస్ట్-ఎ క్రికెట్ రికార్డు చూస్తే.. దిల్లీ తరఫున 27 మ్యాచ్‌ల్లో 693 పరుగులు చేశాడు. 18 వికెట్లు కూడా అతని ఖాతాలో ఉన్నాయి. న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్ విషయానికొస్తే.. తొలి మ్యాచ్‌లో భారత్ విజయం సాధించింది. జనవరి 14న రాజ్‌కోట్‌లో రెండో వన్డే, 18న ఇండోర్‌లో మూడో వన్డే జరగనున్నాయి.

**కివీస్‌తో రెండు, మూడు వన్డేలకు భారత జట్టు:** శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్ (వికెట్‌కీపర్), శ్రేయస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), రవీంద్ర జడేజా, మహ్మద్ సిరాజ్, హర్షిత్ రాణా, ప్రసిద్ధ్ కృష్ణ, కుల్‌దీప్ యాదవ్, నితీశ్ కుమార్ రెడ్డి, అర్ష్‌దీప్ సింగ్, యశస్వి జైస్వాల్, ధ్రువ్ జురెల్ (వికెట్‌కీపర్), ఆయుష్ బదోని.




## చెన్నై, తిరువనంతపురంలో
# మ్యాచ్‌లు ఆడండి
### బీసీబీకి ఐసీసీ సూచన

భద్రత కారణాల దృష్ట్యా తాము భారత్‌లో టీ20 వరల్డ్‌కప్ మ్యాచులు ఆడలేమని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డ్.. ఐసీసీ దృష్టికి తీసుకెళ్లింది. తమ మ్యాచులను శ్రీలంకకు తరలించాలని విజ్ఞప్తి చేస్తోంది. దీనిపై ఐసీసీ స్పందిస్తోంది. ఐపీఎల్ ఫ్రాంఛైజీ కోల్‌కతా నైట్ రైడర్స్.. బీసీసీఐ ఆదేశంతో బంగ్లా క్రికెటర్ ముస్తాఫిజుర్ రెహమాన్‌ను రిలీవ్ చేయడంతో బంగ్లాదేశ్ ఈ మ్యాచ్‌ల తరలింపు అంశాన్ని తెరమీదకు తెచ్చిన విషయం తెలిసిందే. అయితే బీసీబీ అభ్యర్థనను ఐసీసీ సున్నితంగా తిరస్కరించినట్లు సమాచారం. షెడ్యూల్ ప్రకారం బంగ్లాదేశ్ తన గ్రూప్ మ్యాచ్‌లను కోల్‌కతా, ముంబయి వేదికగా ఆడాల్సిఉంది. అయితే వాటిని చెన్నై, తిరువనంతపురంలో ఆడాలని ఐసీసీ, బీసీబీకి సూచించినట్లు తెలుస్తోంది. అయితే అధికారికంగా ఈ విషయాన్ని ఐసీసీ ధ్రువీకరించాల్సి ఉంది. కానీ ఈ ప్రతిపాదనలను బీసీబీ తిరస్కరించినట్లుగా వార్తలు వస్తున్నాయి. ఏ నిర్ణయమైనా తమ ప్రభుత్వ అనుమతితోనే తీసుకోనున్నట్లు ఆ బోర్డు చెబుతోంది. 'ఈ వరల్డ్ కప్ విషయమై మేం మా సొంతంగా ఏ నిర్ణయాలూ తీసుకోం. మా ప్రభుత్వంతో చర్చించిన తర్వాతే ఏ విషయమూ వెల్లడిస్తాం' అని బీసీబీ అధ్యక్షుడు అమినుల్ ఇస్లామ్ ఇటీవల ప్రకటించాడు. అయితే ఆదివారం వడోదర వేదికగా టీమ్‌ఇండియా, న్యూజిలాండ్ తలపడిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో బంగ్లాదేశ్ అంపైర్ సర్ఫుద్దౌలా సైకత్ విధులు నిర్వహించాడు. అలాగే టీ20 వరల్డ్ కప్ మ్యాచుల్లో కూడా సైకత్, గాజీ సోహెల్ బాధ్యతలు నిర్వర్తించనున్నారు. బీసీబీ.. భారత్‌లో తమ జట్టు సభ్యుల భద్రతను సాకుగా చూపుతున్న నేపథ్యంలో సైకత్ అంపైర్‌గా సాఫీగా విధులు నిర్వహించిన విషయాన్ని ఐసీసీ ప్రస్తావించే అవకాశముంది. అలాగే వరల్డ్ కప్ ప్రారంభం కావడానికి కేవలం నాలుగు వారాల సమయమే మిగిలిఉన్నందున ఐసీసీ ఈ అంశంపై త్వరలోనే అధికారికంగా స్పందించే అవకాశముంది.

# నిలకడకు మారుపేరు విరాట్

**ఇర్ఫాన్ పఠాన్**

వన్డే ఫార్మాట్లో వరుస మ్యాచుల్లో రాణిస్తున్న విరాట్ కోహ్లీని.. టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ కొనియాడాడు. అతన్ని నిలకడకు మారుపేరుగా అభివర్ణించాడు. వడోదర వేదికగా ఆదివారం టీమ్‌ఇండియా, న్యూజిలాండ్‌కు జరిగిన తొలి వన్డేలో విరాట్ తృటిలో సెంచరీ మిస్ చేసుకున్న విషయం తెలిసిందే. అతడు 91 బంతుల్లో 8 ఫోర్లు, 1 సిక్స్ సాయంతో 93 పరుగులు సాధించాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గానూ నిలిచాడు. టీమ్‌ఇండియా విజయం సాధించడం లో కీలకపాత్ర పోషించాడు. 'విరాట్ కోహ్లీ నిలకడకు మారుపేరు. తన చివరి ఏడు ఇన్నింగ్స్‌ల్లో అతడు ఏకంగా మూడు సెంచరీలు బాదాడు. అలాగే నాలుగు హాఫ్ సెంచరీలు సాధించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో 28,000 పరుగుల మైలురాయిని అందుకున్నాడు. అతడి కంటే ముందు కేవలం సచిన్ తెందుల్కర్ మాత్రమే ఉన్నాడు. 37 సంవత్సరాల వయసులో ఇలాంటి ఇన్నింగ్స్‌లు ఆడటం విరాట్‌కే చెల్లింది. బ్యాటింగ్ సమయంలో అతడి హెడ్ పొజిషన్ బాగుంది. టెక్నిక్ కూడా చాలా బాగుంది' అని ఇర్ఫాన్ పఠాన్ తన యూట్యూబ్ ఛానల్ వేదికగా విరాట్ కోహ్లీని ప్రశంసించాడు. అలాగే వడోదర మ్యాచ్‌లో విరాట్ సందర్భానుసారం బ్యాటింగ్ చేశాడని ఇర్ఫాన్ అన్నాడు. 'విరాట్.. తాను ఆడిన మొదటి 20 బంతుల్లో నాలుగు బౌండరీలు బాదాడు. కానీ తర్వాత 50 బంతులకు ఒక్క బౌండరీయే కొట్టాడు. అతడు సెంచరీ చేస్తే బాగుండేది. కానీ తృటిలో మిస్ అయ్యాడు' అని ఇర్ఫాన్ పఠాన్ విశ్లేషించాడు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 300 పరుగులు చేసింది. ఛేదనకు దిగిన భారత్ 49 ఓవర్లలోనే 6 వికెట్లు కోల్పోయి 306 పరుగులు చేసింది. నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించింది. 1-0తో సిరీస్‌లో ఆధిక్యంలో ఉంది. వన్డే ఫార్మాట్లో కోహ్లీ వరుసగా ఏడుసార్లు 50 ప్లస్ స్కోర్లు సాధించాడు. వీటిలో విజయ్‌హజారే ట్రోఫీలో సాధించిన శతకంతో కలిపి, మూడు సెంచరీలున్నాయి. చివరి ఏడు వన్డేల్లో కోహ్లీ 93, 77, 131, 65, 102, 135, 74



పరుగులు చేశాడు.

**విరాట్ ఆటను ఆస్వాదించా: కైల్ జెమీసన్**

విరాట్ కోహ్లీ ఆటను తాను ఆస్వాదించా అని న్యూజిలాండ్ ఫాస్ట్ బౌలర్ కైల్ జెమీసన్ అన్నాడు. 'ప్రత్యర్థి జట్టులో ఉండి.. ఇది విరాట్ కోహ్లీ బెస్ట్ వెర్షనో కాదో.. చెప్పడం కష్టం. అతడు చాలాకాలంగా అద్భుతంగా రాణిస్తున్నాడు. అతడిని ఎదుర్కోవాల్సి వచ్చిన ప్రతిసారీ అతడు అందరికంటే ఎత్తులో ఉంటాడు. అతడు ఇతర క్రికెటర్లందరికంటే ప్రత్యేకం. ఎన్ని ప్రణాళికలతో వచ్చినా కోహ్లీలాంటి వాళ్లను కట్టడి చేయడం కష్టం. అతడు ఆడుతుంటే ఆస్వాదించకుండా ఉండలేం. విరాట్ తన దూకుడును నియంత్రించుకుని, జట్టు కోసం ఇన్నింగ్స్‌ను నిర్మించాడు' అని కైల్ జెమీసన్ అన్నాడు.

## నేను ఆల్‌రౌండర్‌లా ఎదగాలని
# టీమ్ మేనేజ్‌మెంట్ అనుకుంటోంది

**హర్షిత్ రాణా**

టీమ్‌ఇండియా ఫాస్ట్ బౌలర్ హర్షిత్ రాణా తనను టీమ్ మేనేజ్‌మెంట్ ఆల్‌రౌండర్‌లా చూడాలనుకుంటోందని వివరించాడు. రాణా బంతితోనే కాకుండా బ్యాట్‌తోనూ మెరుస్తున్నాడు. జట్టుకు అవసరమైనప్పుడు కొన్ని పరుగులూ చేస్తున్నాడు. ఆదివారం వడోదర వేదికగా టీమ్‌ఇండియా, న్యూజిలాండ్ తలపడిన విషయం తెలిసిందే. ఈ వన్డేలో టీమ్‌ఇండియా నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్ అనంతరం హర్షిత్ రాణా మాట్లాడాడు. 'నేను ఆల్‌రౌండర్‌లా ఎదగాలని టీమ్ మేనేజ్‌మెంట్ అనుకుంటోంది. నేనూ దాని మీదే కసరత్తు చేస్తున్నాను. నెట్స్‌లో కూడా ప్రాక్టీస్ చేస్తున్నా. నేను మ్యాచ్‌లో బ్యాటింగ్ చేయడానికి వచ్చినప్పుడు నా సహచరుల నుంచి నాకు మద్దతు లభించింది. అది నాలో ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. దీంతో నేను పరుగులు చేయడంపై దృష్టి నిలపగలిగాను' అని అతడు అన్నాడు. 'టీమ్‌ఇండియా నేను నంబర్ 8వ స్థానంలో ఆల్‌రౌండర్‌గా బ్యాటింగ్ చేయాలని చూస్తోంది. అందుకే నెట్స్‌లో కూడా సాధ్యమైనంత వరకు బ్యాటింగ్ మీద ఫోకస్ చేస్తున్నా. నేను 30 నుంచి 40 పరుగులు చేయగలనన్న విశ్వాసం నాకుంది. జట్టు మన మీద నమ్మకం ఉంచినప్పుడు వాతావరణం అనుకూలంగా ఉంటుంది. సీనియర్లు, జూనియ



ర్లు మద్దతుగా నిలుస్తారు' అని హర్షిత్ రాణా వెల్లడించాడు. టీమ్‌ఇండియా, న్యూజిలాండ్‌కు జరిగిన మొదటి వన్డేలో హర్షిత్ రాణా అటు బంతితోనూ, ఇటు బ్యాట్‌తోనూ రాణించాడు. మొదట బౌలింగ్‌లో 2 వికెట్లు తీసుకున్నాడు. న్యూజిలాండ్ ఓపెనర్లు.. హెన్రీ నికోలస్, డెవన్ కాన్వేను పెవిలియన్‌కు పంపి తన సత్తా చాటాడు. అలాగే బ్యాటింగ్‌లో 29 (23 బంతుల్లో, 2 ఫోర్లు, 1 సిక్స్) సమయోచిత ఇన్నింగ్స్ ఆడి.. టీమ్‌ఇండియా విజయంలో తన వంతు పాత్ర పోషించాడు.

## ఆ అంపైర్‌కు మా ఎన్‌ఓసీతో
# పనిలేదు : బీసీబీ అధికారి

భద్రత కారణాలను సాకుగా చూపుతూ తమ క్రికెట్ జట్టును టీ20 వరల్డ్‌కప్ ఆడేందుకు భారత్‌కు పంపబోమని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డ్ ఐసీసీకి మెయిల్ చేసిన విషయం తెలిసిందే. తమ మ్యాచులను శ్రీలంక వేదికగా నిర్వహించాలని అందులో పేర్కొంది. దీనిపై ఐసీసీ ఇప్పటి వరకైతే అధికారికంగా స్పందించలేదు. అయితే ఈ ప్రతిపాదనను ఐసీసీ సున్నితంగా తిరస్కరించినట్లు సమాచారం. అలాగే షెడ్యూలు ప్రకారం బంగ్లాదేశ్ తన గ్రూప్ మ్యాచులను కోల్‌కతా, ముంబయి వేదికగా ఆడాల్సి ఉంది. వాటిని చెన్నై, తిరువనంతపురంలో ఆడాలని ఐసీసీ, బీసీబీకి సూచించినట్లు తెలుస్తోంది. అదే సమయంలో వడోదర వేదికగా న్యూజిలాండ్, టీమ్‌ఇండియాకు మధ్య ఆదివారం జరిగిన తొలి మ్యాచ్‌లో బంగ్లాదేశ్ అంపైర్ సర్ఫుద్దౌలా సైకత్ విధులు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ అంశంపై బీసీబీ తాజాగా స్పందించింది. ఆ అంపైర్‌కు బీసీబీ ఎన్‌ఓసీతో సంబంధం లేదని బీసీబీ అధికారి ఒకరు వివరించారు. 'సైకత్.. ఐసీసీ కాంట్రాక్ట్‌లో ఉన్న అంపైర్. అతడు బీసీబీ కాంట్రాక్ట్‌లో లేడు. ఐసీసీ విధుల్లో ఉన్నందున ఆ అంపైర్‌కు బీసీబీ అబ్జెక్షన్ సర్టిఫికెట్‌తో (ఎన్‌ఓసీ) పనిలేదు' అని అంపైర్ డిపార్ట్‌మెంట్ ఛైర్మన్ ఇఫ్తెకర్ రెహమాన్ 'క్రిక్‌బజ్'తో తెలిపారు. భారత్‌లో తమ జట్టు ఆడబోదనే విషయానికి సంబంధించి ఐసీసీకి పంపిన లేఖపై ఇంకా సమాచారం రాలేదని బీసీబీ ఛైర్మన్ అమినుల్ ఇస్లామ్ తెలిపాడు. 'మాకు ఐసీసీ నుంచి ఇంకా ఎలాంటి ప్రత్యుత్తరం అందలేదు. ఒకవేళ మేం మా మ్యాచులను శ్రీలంకలో ఆడేందుకు ఐసీసీ అనుమతించకుంటే.. మా భవిష్యత్తు ప్రణాళిక ఏంటో అప్పుడే వెల్లడిస్తాం.' అని అమినుల్ ఇస్లామ్ వివరించాడు.




## గూగుల్ సెర్చ్‌లో కొత్త సదుపాయం..
### వెతికిన చోటే షాపింగ్

ఏదైనా వస్తువు కొనాలంటే దాని గురించి ఆరా తీసి, అది ఏ ఇ-కామర్స్ వెబ్‌సైట్‌లో దొరుకుతుందో వెతికి కొనుగోలు చేయడం చాలామందికి ఉన్న అలవాటు. మళ్లీ అక్కడ అడ్రస్ వివరాలు ఇచ్చి, చెల్లింపులు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఇకపై వెతికిన చోటే కొనుగోలు చేసే విధంగా ప్రముఖ టెక్ దిగ్గజం గూగుల్.. కొత్త ఏఐషాపింగ్ టూల్‌ను లాంచ్ చేసింది. గూగుల్ సెర్చ్‌లోనే నేరుగా వస్తువులను కొనుగోలు చేసేందుకు ఈ టూల్ ఉపయోగపడుతుంది. వస్తువు ఎంపిక నుంచి కొనుగోలు వరకు అన్నీ అక్కడే పూర్తి చేయొచ్చన్నమాట. ఏఐ మోడ్‌లో గూగుల్ సెర్చ్, జెమినై యాప్‌లో బ్రౌజింగ్ సమయంలో యూజర్లు తమకు నచ్చిన వస్తువులను కొనుగోలు చేయొచ్చు. దీనికి యూనివర్సల్ కామర్స్ ప్రోటోకాల్ అని నామకరణం చేసింది. ఇందుకోసం షాపిఫై, వేఫెయిర్, టార్గెట్, వాల్‌మార్ట్ వంటి ఇ-కామర్స్ సంస్థలతో పాటు వీసా, మాస్టర్‌కార్డ్ వంటి సంస్థలతో గూగుల్ జట్టుకట్టింది. తొలుత అమెరికాలో ఈ సదుపాయాన్ని గూగుల్ తీసుకొచ్చింది. ఏదైనా ప్రొడక్ట్‌ను ఏఐ సెర్చ్ లేదా జెమినై యాప్‌లో సెర్చ్ చేసి.. అక్కడే గూగుల్ పే ద్వారా చెల్లింపులు చేయొచ్చు. గూగుల్ వాలెట్‌లో సేవ్ అయిన షిప్పింగ్ వివరాలు ఉపయోగించుకోవచ్చు. పేపాల్ వంటి ఇతర చెల్లింపు వ్యవస్థలను త్వరలో యాడ్ చేసే అవకాశం ఉంది. ఈ సదుపాయాన్ని ఇతర దేశాల్లోనూ గూగుల్ అందుబాటులోకి తీసుకురానుంది. ఇందుకోసం ప్రముఖ ఇ-కామర్స్ సంస్థలు, పేమెంట్ సంస్థలతో గూగుల్ జట్టుకట్టనుంది. లాయల్టీ రివార్డ్స్, కస్టమైజ్డ్ షాపింగ్ ఎక్స్‌పీరియన్స్ వంటి ఫీచర్లను భవిష్యత్‌లో జోడించే అవకాశం ఉంది.




## టీసీఎస్ లాభం రూ.10657 కోట్లు..
### డబుల్ డివిడెండ్ ప్రకటించిన కంపెనీ

ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ సోమవారం త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబర్- డిసెంబర్ త్రైమాసికానికి గానూ రూ.10,657 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.12,380 కోట్లతో పోలిస్తే నికరలాభం 14 శాతం క్షీణించింది. సమీక్షా త్రైమాసికంలో ఆదాయం మాత్రం గతేడాది నమోదైన రూ.63,973 కోట్లతో పోలిస్తే 5 శాతం వృద్ధితో రూ.66,087 కోట్లకు చేరింది. అంతకుముందు త్రైమాసికంలో రూ.12,075 కోట్లతో పోల్చినప్పుడు కూడా నికర లాభంలో 12 శాతం క్షీణత నమోదు కాగా.. ఆదాయం 2 శాతం మేర పెరిగింది. ఫలితాల సందర్భంగా కంపెనీ రెండు డివిడెండ్లు ప్రకటించింది. మూడో మధ్యంతర డివిడెండ్ కింద ఒక్కో షేరుకు రూ.11 చొప్పున చెల్లిస్తామని కంపెనీ వెల్లడించింది. అలాగే, స్పెషల్ డివిడెండ్ కింద ఒక్కో ఈక్విటీ షేరుకు రూ.46 చొప్పున చెల్లించేందుకు టీసీఎస్ బోర్డు ఆమోదం తెలిపింది. జనవరి 17వ తేదీని రికార్డు తేదీగా ప్రకటించగా.. ఫిబ్రవరి 3వ తేదీన చెల్లింపులు చేస్తామని పేర్కొంది. టీసీఎస్‌లో ఉద్యోగుల సంఖ్య క్షీణించింది. డిసెంబర్ నాటికి గడిచిన మూడు నెలల్లో ఉద్యోగుల సంఖ్య 11,151 మేర తగ్గినట్లు కంపెనీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. ఫలితాల నేపథ్యంలో టీసీఎస్ షేరు విలువ బీఎస్‌ఈలో 0.86 శాతం లాభంతో రూ.3235.70 వద్ద ముగిసింది.

# తొలిరోజే మన శకర వరప్రసాద్ గారు.. జోరు




పండగకు వస్తున్నారు.. అంటూ టాలీవుడ్‌లో పండగ తీసుకొచ్చారు మన శంకరవరప్రసాద్ గారు. చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి తెరకెక్కించిన ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ప్రేక్షకుల ముందుకువచ్చి హిట్‌టాక్‌తో అలరిస్తోంది. చాలా రోజుల తర్వాత వింటేజ్ చిరును చూశామంటూ అభిమానులు సంబర పడుతున్నారు. దీంతో ప్రీమియర్స్ పూర్తికాగానే మూవీ టీమ్ సక్సెస్ సెలబ్రేషన్స్ చేసుకుంది. చిరంజీవితో పాటు అనిల్ రావిపూడి, సాహు గారపాటి, సుస్మిత కొణిదెల కేక్ కట్ చేసి స్వీట్స్ తినిపించుకున్నారు. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ పెద్ద పండగకు భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా వాటిని అందుకోవడంలో విజయం సాధించింది. దీంతో టికెట్స్ హాట్‌కేకుల్లా అమ్ముడవుతున్నాయి. తాజాగా చిరు ఈ సినిమాతో మరో ఘనత సాధించారు. ప్రీమియర్స్‌లోనే వన్ మిలియన్ డాలర్లరు వసూలు చేసిన చిరు రెండో చిత్రంగా ఇది నిలిచింది. మరోవైపు ప్రముఖ టికెట్ బుకింగ్ యాప్ బుక్‌మై షోలో 24 గంటల్లో 2లక్షల 86వేల టికెట్స్ అమ్ముడైనట్లు పేర్కొంది.



**చిరంజీవి సినిమా వస్తుందంటే అభిమానులకు పండగే. వరుస సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ ఇస్తున్న దర్శకుడు అనిల్ రావిపూడి. వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా అనగానే తెలుగు సినీ పరిశ్రమలో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. పైగా అనిల్ మూవీ సంక్రాంతికి వస్తే హిట్టే. అలాంటి ఈ కాంబో 'మన శంకరవరప్రసాద్‌గారు'తో ఈ సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు వచ్చారు. మరి చిరంజీవిని అనిల్ ఎలా చూపించారు? అతిథి పాత్రలో వెంకటేశ్ ఎలాంటి మేజిక్ చేశారు?**

# శంకరవరప్రసాద్ గారు వచ్చారు..
# పండగకు వినోదం తెచ్చారు..!

శంకరవరప్రసాద్(చిరంజీవి) నేషనల్ సెక్యూరిటీ ఆఫీసర్. కేంద్రమంత్రి శర్మ (శరత్ సక్సేనా) రక్షణ బాధ్యతల్ని చూస్తుంటాడు. మంత్రి కూడా శంకరవరప్రసాద్‌ని తన కుటుంబ సభ్యుడిలా చూస్తుంటాడు. భార్య శశిరేఖ (నయనతార) నుంచి వరప్రసాద్.. విడిపోయిన సంగతి తెలుసుకుని, ఓ బోర్డింగ్ స్కూల్‌లో చదువుతున్న తన పిల్లలతో కలిసి గడిపేలా ఏర్పాట్లు చేస్తాడు మంత్రి. పీఈటీగా ఆ స్కూల్‌లోకి అడుగుపెట్టిన శంకరవరప్రసాద్ తన పిల్లలకు చేరువయ్యాడా?అసలు భార్యతో ఎందుకు విడిపోయాడు?వాళ్ల పెళ్లి ఎలా జరిగింది? ఊహ తెలియని వయసులోనే తండ్రికి దూరమైన పిల్లలకు శంకరవరప్రసాదే తమ తండ్రి అనే విషయం ఎప్పుడు తెలిసింది?కర్ణాటకకు చెందిన మైనింగ్ బిజినెస్‌మ్యాన్ వెంకీ గౌడ (వెంకటేశ్)కీ,శశిరేఖకీ సంబంధం ఏమిటి?తెరపై చూసి తెలుసుకోవాల్సిందే.

## ఎలా ఉందంటే..

'పండగకు వస్తున్నారు', 'అదిరిపోద్ది సంక్రాంతి' అంటూ వచ్చిన ఈ మూవీ అంతే ఆహ్లాదాన్ని పంచేలా ప్రేక్షకుల ముందుకొచ్చింది. కథ చెప్పాలి, కట్టిపడేయాలన్న ఆలోచన కంటే థియేటర్‌కి వచ్చిన ప్రేక్షకుడిని నవ్వించాలన్న ప్రయత్నమే ప్రధానంగా కనిపిస్తుంది. గతేడాది ఇదే పండగకు వచ్చిన 'సంక్రాంతికి వస్తున్నాం' తరహాలోనే లాజిక్‌లు, ఆలోచింపజేసే సందేశాలు, హృదయాన్ని మెలిపెట్టే భావోద్వేగాల్లాంటి అంశాల్ని పూర్తిగా పక్కన పెట్టి తన మార్క్ వినోదంతో పైసా వసూల్ సినిమాని చూపించారు దర్శకుడు అనిల్ రావిపూడి. కుటుంబ ప్రేక్షకులకు పక్కాగా పండగ సినిమా ఇది. చిరంజీవిలోని ఒకప్పటి టైమింగ్, ఆయన నటనలోని హుషారు, వింటేజ్ లుక్స్‌ని మరోసారి తెరపై చూడటం ఆయన అభిమానులకు బోనస్. మరో అగ్ర కథనాయకుడు వెంకటేశ్ అతిథి పాత్రలో చేసిన సందడి వాణిజ్య కోణంలో సినిమాని పరిపూర్ణంగా మార్చేసింది. కుటుంబ కథల్లో, కామెడీ కథల్లో ఒదిగిపోవడంలో చిరంజీవికున్న టైమింగే వేరు. మాస్ ఎలివేషన్లకు పూర్తి భిన్నంగా చిరు పక్కా ఫ్యామిలీమ్యాన్ అవతారంలో కనిపిస్తుండగా, కేంద్రమంత్రి ఇంటి నుంచి కథ మొదలవుతుంది. తన బృందంలోని జ్వాల (కేథరిన్) నారాయణ (హర్షవర్ధన్), ముస్తాఫా (అభినవ్ గోమఠం)తో కలిసి ఆరంభం నుంచే నవ్వించడం షురూ చేస్తారు చిరు. తొలి ఫైట్‌లోనే ఆయన ఎలివేషన్ కనిపిస్తుంది. ఆ తర్వాత హుక్ స్టెప్ పాట మరింత జోష్ పెంచుతుంది. సెక్యూరిటీ, మంత్రికి ప్రాణహాని అనే అంశాలు సీరియస్‌గా అనిపించినా, తొలి ఫైట్ పూర్తి కాగానే సినిమా భార్యాభర్తల కథగా మారిపోతుంది. బ్యాక్‌గ్రౌండ్‌లో ఒక పాట వినిపిస్తుండగా... శంకరవరప్రసాద్, శశిరేఖ దగ్గరయ్యే సన్నివేశాలు, మూడు రాష్ట్రాలు తిరిగి మూడు ముళ్ల బంధంతో వాళ్లు ఒక్కటయ్యే వైనాన్ని సరదా సరదాగా తెరపైకి తీసుకొచ్చిన విధానం నవ్విస్తుంది. భార్యాభర్తలు విడిపోయే సన్నివేశాల్ని కూడా స్టైలిష్‌గా హాస్యభరితంగానే తెరకెక్కించారు. కథ స్కూల్‌కి మారడం.. అక్కడ బుల్లిరాజు చేసే హడావుడి, అడవిలో కుక్కపిల్ల కోసం వేట, అనుకోకుండా శశిరేఖ స్కూల్‌కి రావడం...ఇలా ప్రథమార్ధం అంతా సరదాగా సాగిపోతుంది. పిల్లల నేపథ్యంలో కొన్ని సన్నివేశాల్లోనే నాటకీయత ఎక్కువైనట్టు అనిపిస్తుందంతే. ద్వితీయార్ధం ఆరంభం తర్వాత కథ లేక, సన్నివేశాలు అక్కడక్కడే తిరుగుతున్న భావన కలుగుతుంది. ఇన్వెస్టిగేషన్ అంటూ సాగే సన్నివేశాలు సాగదీతగా అనిపిస్తాయి. వెంకటేశ్ రాకతో మళ్లీ సినిమా ఆసక్తికరంగా మారుతుంది. కథ గురించి మరిచిపోయి చిరంజీవి, వెంకటేశ్ జోడీని చూడటం మొదలుపెడతాం. ఒకరి పాటకి మరొకరు స్టెప్పులు వేయడం, ఎమ్.ఎమ్.ఎస్ అంటూ సాగే ఫ్లాష్ బ్యాక్, సంక్రాంతి పాటతో మాస్‌కి కావాల్సినంత సందడిని పంచుతారు. భార్యాభర్తల మధ్య సంబంధాల నేపథ్యంలోని కొన్ని సన్నివేశాలు ఆకట్టుకుంటాయి. లాజిక్స్ గురించి అసలే మాత్రం ఆలోచించకుండా ఈ సినిమాని చూడాలి.

## ఎవరెలా చేశారంటే..

చిరంజీవి వన్ మేన్ షో. ఆరంభం నుంచి చివరి వరకూ దాదాపు సన్నివేశాలు ఆయన చుట్టూనే తిరుగుతుంటాయి. కామెడీలో ఆయన టైమింగ్ ఎలా ఉంటుందో మరోసారి గుర్తు చేశారు. ఇక యాక్షన్, డ్యాన్సులకు ఏమాత్రం లోటు చేయలేదు. మరో కథ నాయకుడు వెంకటేశ్ కూడా అంతే. వెంకీ గౌడగా ఆయన కనిపించారు. శశిరేఖ పాత్రకి నయనతార సరైన ఎంపిక. ఆమె నటన, లుక్స్ కూడా సినిమాకి ప్రధాన ఆకర్షణ. జ్వాల పాత్రలో కేథరిన్ సినిమాలో కీలకం. హర్షవర్ధన్, అభినవ్ గోమఠం, రఘుబాబు, సచిన్ ఖేడ్కర్ తదితరులు పాత్రల పరిధి మేరకు నటించారు. చిరంజీవి తల్లిగా జరీనా వహాబ్ పాత్ర, ద్వితీయార్ధంలో నయనతారకూ, ఆమెకీ మధ్య సన్నివేశాలు సినిమాలో కీలకం. సాంకేతిక విభాగాలన్నీ మంచి పనితీరుని కనబరిచాయి. సమీర్‌రెడ్డి విజువల్స్ కట్టిపడేస్తాయి.

# రాజాసాబ్ మూడ్రోజుల గ్రాస్ @183కోట్లు



మారుతి దర్శకత్వంలో తెరకెక్కిన 'ది రాజాసాబ్' సినిమా సోషియో ఫాంటసీ డ్రామాగా రూపొందింది. మైండ్ గేమ్ ఛాలెంజింగ్‌గా వచ్చిన ఈ సినిమా ప్రస్తుతం థియేటర్లో సందడి చేస్తోంది. నైజాం ప్రీమియర్స్ పరంగా కాస్త దెబ్బ పడిన ఓవరాల్ మాత్రం సాలిడ్ స్టార్టప్ అందుకుంది రాజాసాబ్. మొదటి రోజు ప్రపంచ వ్యాప్తంగా రూ. 112 కోట్లు గ్రాస్ వసూలు చేసింది. దీంతో.. ప్రభాస్ కెరీర్లో వంద కోట్ల ఓపెనింగ్స్ రాబట్టిన 6వ సినిమాగా రాజాసాబ్ రికార్డ్ నమోదు చేసింది. మిక్స్డ్ టాక్ వచ్చిన సరే ఎక్కడా తగ్గకుండా దూసుకెళ్తున్నాడు రాజాసాబ్. ఇక ఈ సినిమా ఫస్ట్ వీక్ రన్ ఫినిష్ చేసుకుంది. రిలీజ్ అయిన మూడు రోజులకు గాను రూ. 183 కోట్ల గ్రాస్ రాబట్టి సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఇక నేటి నుండి వరుస సెలవలు కావడంతో బుకింగ్స్ లో జోరు చూపిస్తూ ఈ రోజు ముగిసేనాటికి రూ. 200 కోట్ల మార్క్ అందుకుంటుందనీ ట్రేడ్ అంచనా వేస్తుంది.

# పరాశక్తిపై ఉద్దేశపూర్వకంగానే దుష్ప్రచారం

'పరాశక్తి'పై ఉద్దేశపూర్వకంగానే దుష్ప్రచారం చేస్తున్నారని విజయ్ అభిమానులపై నటుడు, నిర్మాత దేవ్ రామ్‌నాథ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. కొందరు బుక్ మై షోలో నెగెటివ్ రివ్యూలు ఇస్తున్నారని సినిమాను దెబ్బతీసే హక్కు ఎవరికీ లేదన్నారు. నెగెటివ్ రివ్యూలకు సంబంధించిన స్క్రీన్‌షాట్‌లను ఎక్స్‌లో షేర్ చేసిన ఆయన కొందరు విజయ్ ఫ్యాన్స్‌ను ఉద్దేశిస్తూ పోస్ట్ పెట్టారు. థియేటర్‌ల వద్ద ఉద్దేశపూర్వకంగా 'పరాశక్తి'కి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నారు. మీ సినిమా (జననాయగన్)కు పోటీగా మేం విడుదల చేసినందుకే ఇలా చేస్తున్నారా?. ఈ కారణంగా మా సినిమాను దెబ్బతీసే హక్కు మీకు లేదు. మేం ముందుగా విడుదల తేదీని ప్రకటించాం. మేం మీ సినిమాను అడ్డుకోవడానికి ప్రయత్నించలేదు కదా.. మరెందుకు ఇలా చేస్తున్నారు. 'జననాయగన్'కు వచ్చినట్లే మాకు కూడా సెన్సార్ సమస్యలు వచ్చాయి. విడుదలకు 18 గంటల ముందు వరకు మేం కూడా ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నాం. సీబీఎఫ్‌సీ కార్యాలయానికి ఎన్నోసార్లు వెళ్లాం. నెగెటివ్ రివ్యూలు, పాత వీడియోలు ఉపయోగించి ప్రజలను ప్రభావితం చేయాలని చూడడం, థియేటర్‌లో రాజకీయ నినాదాలు చేయడం. బుక్ మై షోలో రేటింగ్ తగ్గించడం.. ఇలాంటి పనులు చేసే వారికి పోటీ అని చెప్పే హక్కు లేదు. గతేడాది విడుదలైన ఓ పెద్ద సినిమాకు కూడా ఇలానే చేశారు. ఇది ఇండస్ట్రీకి మంచిది కాదు. పరాశక్తి చాలా గొప్ప సినిమా' అని తన ఎక్స్ పోస్ట్‌లో దేవ్ రామ్‌నాథ్ రాసుకొచ్చారు.



# నిఖిల్ స్వయంభుపై పెరుగుతున్న అంచనాలు




విడుదలకు సిద్ధంగా ఉన్న పాన్ ఇండియా చిత్రాలో 'స్వయంభు' ఒకటి. యంగ్ హీరో నిఖిల్ సిద్దార్థ్ నటిస్తున్న ఈ అత్యంత ప్రతిష్టాత్మక చిత్రానికి భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తుండగా, సంయుక్త మీనన్, నభా నటేష్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భువన్, శ్రీకర్ నిర్మిస్తున్న ఈ సినిమాకు ఠాగూర్ మధు సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. కాగా ఈ చిత్రం ఫిబ్రవరి 13, 2026న ప్రపంచవ్యాప్తంగా పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. అయితే తాజాగా ఈ మూవీ గురించి ఇంట్రెస్టింగ్ న్యూస్ వైరల్ అవుతుంది. పిరియాడికల్ మైథలాజికల్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో ఇంటర్వల్ సీక్వెన్స్ హైలైట్ కాబోతోందట. ఈ సీన్‌లో నిఖిల్ ఇతర ప్రధాన పాత్రల మధ్య వచ్చే యాక్షన్ విజువల్స్ చాలా వైల్డ్ గా, రా గా ఉంటాయని సమాచారం. ముఖ్యంగా ఈ యాక్షన్ సీక్వెన్స్‌లో నిఖిల్ గెటప్, యుద్ధ సన్నివేశాల సెటప్ ప్రేక్షకులను థ్రిల్ కి గురిచేస్తాయని ఇన్సైడ్ టాక్. 'కేజీఎఫ్' ఫేమ్ రవి బస్రూర్ సంగీతం, సెంథిల్ కుమార్ సినిమాటోగ్రఫీ ఈ సీన్స్‌ను మరో లెవల్‌కు తీసుకెళ్లనున్నాయట. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, గ్లింప్స్ సినిమాపై భారీ హైప్‌ను క్రియేట్ చేయగా, ఈ లేటెస్ట్ యాక్షన్ అప్‌డేట్ నిఖిల్ అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతోంది.




# శోభితా ధూళిపాళ్ల.. చీకటిలో!

శోభితా ధూళిపాళ్ల ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'చీకటిలో'. అమెజాన్ ప్రైమ్ వేదికగా జనవరి 23 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను విడుదల చేశారు. న్యూస్ ఛానల్‌లో యాంకర్ జాబ్ మానేసి సొంతంగా ఛానల్ పెట్టి స్నేహితుల హత్యల వెనక ఉన్న కారణాన్ని కనిపెట్టే సంధ్య పాత్రలో శోభిత కనిపించారు. సోషల్ మీడియా పోస్ట్‌లో ట్యాగ్ చేసినందుకే హత్య చేశాడా.. అంటూ ఆసక్తికరమైన ప్రశ్నతో ముగించిన ఈ ట్రైలర్‌ను మీరూ చూసేయండి.

Printed, Published and Owned by **RAVU RAJITHA**, Printed at **KAKATHIYA PRINTERS**, LN Colony, Uppal IDA, Uppal. **Editor: RAVU NAGI REDDY**. **RAJAMUDRA PUBLICATIONS**, Peerzadiguda, Medchal - Malkajigiri Dist. Telangana - 98, **RNI NO : TELTEL/2024/86684**, Contact No :98484 83466 9182474575, MAIL ID: rajaamudranews@gmail.com